teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 326 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 15 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## కంచ గచ్చిబౌలి భూముల వివాదం పై స్పందించిన ప్రధాని



కర్ణాటక రాష్ట్రంలో ప్రతి వస్తువు ఖరీదుగా మారిపోయింది

తెలంగాణలో అడవులపై బుల్డోజర్లను నడుపుతోంది

కాంగ్రెస్ ప్రభుత్వాంలపై విమర్శలు

02

## పెంచిన రాజీవ్ యువ వికాసం పథకం గడువు

ఈనెల 24 వరకు దరఖాస్తుల స్వీకరణ

ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ




హైదరాబాద్, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాజీవ్ యువ వికాసం పథకం గడువు పెంచింది. ఈనెల 24 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొంది. ఈ మేరకు సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లో ఆర్థికంగా

మిగతా 2 లో



# అమలులోకి భూభారతి చట్టం

రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో అధ్యయనంతో తీసుకొచ్చిన భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గజిల్లా కలెక్టర్లకు నిర్ధేశించారు. ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి మండలంలో సదస్సు నిర్వహించాలని, ప్రతి కలెక్టర్ మండల స్థాయి సదస్సులకు హాజరై అక్కడ రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్థమయ్యే భాషలో వివరించి పరిష్కారం చూపాలని చెప్పారు.

- దశలవారీగా ఇంప్లిమెంట్ చేయనున్న ప్రభుత్వం
- చట్టంలో 23 అంశాలు... ప్రతి సెక్షన్ అత్యంత కీలకం
- ఆరుకు కుదించిన 33 మాడ్యుల్స్
- అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రారంభం
- 566 రైతువేదికలలో కార్యక్రమం లైవ్ టెలికాస్ట్
- పైలట్ ప్రాజెక్ట్ గా కొన్ని జిల్లాలోని ప్రాంతాలు ఎంపిక



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూభారతి చట్టం అమల్లోకి వచ్చింది. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం భూ భారతి పోర్టల్ ను హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ భట్టి విక్రమార్క స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, పొన్నం, జూపల్లి, మేయర్ గద్వాల విజయలక్ష్మీ పలువురు నేతలు, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. 566 రైత-ువేదికలలో భూ భారతి పోర్టల్

మిగతా 2 లో





## నెలాఖరుకు 15 నుంచి 20వేల ఉద్యోగ నోటిఫికేషన్

నిరుద్యోగులకు మంత్రి రాజనర్సింహా శుభవార్త

మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్ చాట్

.. వివరాలు 2లో



## హైదరాబాద్ నగర వాసులకు ఎండలనుండి బిగ్ రిలీఫ్

నగరంలో పలు చోట్ల వర్షాలు


.. వివరాలు 2లో



## ఎమర్జెన్సీ పేరుతో రాజ్యాంగాన్ని హత్య చేసింది కాంగ్రెస్

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆరోపణలు

.. వివరాలు 2లో



## దేశ వ్యాప్తంగా డాక్టర్ అంబేద్కర్ కు నివాళ్లు

.. వివరాలు 2లో

## గిగ్ వర్కర్లకు సీఎం గుడ్ న్యూస్

భద్రత బిల్లు ముసాయిదాను అందుబాటులో ఉంచాలి

అధికారులను ఆదేశించిన సీఎం




తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): గిగ్ వర్కర్లకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పనున్నారు. గిగ్ వం-ర్కర్లకు భద్రత కల్పించే బిల్లు ముసాయిదాను వెంటనే ప్రజాభిప్రాయానికి అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను

మిగతా 2 లో



## ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు

అంబేద్కర్ జయంతి సందర్భంగా పోలీసుల అత్యుత్సాహం

కవిత సహా నాయకులంతా గ్రౌండ్ ఫ్లోర్‌లో బైఠాయింపు

పోలీసులపై ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు

హైదరాబాద్, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): అంబేద్కర్ జయంతి సందర్భంగా పోలీసులు అత్యుత్సాహం చూపించారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించకుండా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సహా బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. విగ్రహం మొదటి అంతస్తులోకి వెళ్లి నివాళు లర్పిస్తామని నాయకులు చెప్పినా

మిగతా 2 లో

## నాటి కేసీఆర్ పాలనలో జలకల.. నేటి కాంగ్రెస్ పాలనలో విలవిల




కాంగ్రెస్ అంటే కరువు.. కరువు అంటే కాంగ్రెస్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

నాటి కేసీఆర్ పాలనలో జలకల ఉంటే నేటి కాంగ్రెస్ పాలనలో విలవిల ఉన్నదని, కాంగ్రెస్ అంటే కరువు.. కరువు అంటే కాంగ్రెస్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రాజెక్టులలో నీటి నిల్వలపై ట్విట్టర్ వేదికగా స్పందించిన కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

హైదరాబాద్, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): ఈ సందర్భంగా ఆయన కక్షతో కాళేశ్వరం పంపు లను పడావుపెట్టి, నిర్లక్ష్యంతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులను పక్కనపెట్టి, గోదావరి, కృష్ణా నదులకు భారీగా వరదలు వచ్చినా నీటిని ఒడిసిపట్టుకోకుండా వదిలేసిన ఫలితం ఇలాగే ఉంటుందని అన్నారు. సాగునీళ్లు లేక పొలాలు ఎండిపోతున్నాయని, తాగునీళ్లు లేక గొంతులు తడారుతున్నాయని తెలిపారు. పక్కన కృష్ణమ్మ ఉన్నా ఫలితమేమి లేకపోయిందని, తలాపునా గోదారి పారుతున్నా మన సేను, మన

మిగతా 2 లో

## ప్రజావాణి కార్యక్రమంపై సీఎం రేవంత్ సమీక్షా

గల్ఫ్ సంబంధిత పరిష్కారానికి ప్రవాసీ ప్రజావాణి ఏర్పాటు

అర్జీదారులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు

అత్యవసర అర్జీలుంటే అక్కడికక్కడే పరిష్కారం



.. వివరాలు 2లో




02

## సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్రయాణానికి ప్రత్యేక విమానం

విమానాన్ని నడుపుతున్న ఎయిర్ ఏషియా

హైదరాబాద్ జట్టు అధికారిక సోషల్ మీడియా ఖాతాలో రిలీజ్



## గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ప్రభుత్వం కీలక అడుగు

భూములపై సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు

సుప్రీంకోర్టు ఏ నిర్ణయం తీసుకోనుందో అని సర్వత్రా ఆసక్తి

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా తీవ్ర వివాదం రేపిన కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈ భూములపై నేడు సుప్రీంకోర్టులో

మిగతా 2 లో

# అమలులోకి "భూభారతి" చట్టం



మొదటి పేజీ తరువాయి

ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ చేశారు. భూ భారతి అమలుకు పైలట్ ప్రాజెక్ట్ గా నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్, రంగారెడ్డి జిల్లాలోని కీసర, సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇన్నాళ్లు ధరణి పోర్టల్‌లో జరిగిన వ్యవసాయ భూముల అమ్మకాలు, కొనుగోళ్లు ఇకపై భూభారతి పోర్టల్‌లోనే జరగనున్నాయి. గతంలో ధరణి తీసుకొచ్చిన సమయంలో భూముల లావాదేవీలకు కొన్నిరోజుల పాటు ఆటంకం ఏర్పడగా, ఈసారి అలాంటి ఇబ్బందులేవీ లేకుండా ప్లాన్ చేశారు. ధరణిలో ఎలాంటి సేవలు అందాయో, ఇప్పుడు అవన్నీ భూభారతిలోనూ యథావిధిగా అందనున్నాయి. భూములకు సంబంధించి అప్‌టు డేట్ ఉన్న సమాచారం అలాగే ఉండనుంది. ఎలాంటి మార్పులు ఉండవు. అయితే రైతులకు అర్థమయ్యేలా ఇంతకుముందు ఉన్న 33 మాడ్యుల్స్‌ను ఆరుకు కుదించారు. యూజర్ ఫ్రెండ్లీగా వెబ్‌పోర్టల్‌ను తీసుకురావడమే కాకుండా ఇతర టెక్నికల్ సమస్యలను తొలగించారు.

### దశలవారీగా చట్టం అమలు

భూభారతి చట్టాన్ని పోయినేడాది డిసెంబర్‌లో ప్రభుత్వం తీసుకొచ్చింది. దీన్ని అమలు చేసేందుకు అవసరమైన గైడ్‌లైన్స్ రెడీ చేసి, సోమవారం నుంచి దశలవారీగా ఇంప్లిమెంట్ చేయనుంది. చట్టంలోని అన్ని అంశాలను ఒకేసారి అమలు చేస్తే మళ్లీ సమస్యలు వచ్చే అవకాశం ఉందని భావించిన ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేయాలని నిర్ణయించింది. ఈ చట్టంలో మొత్తం 23 అంశాలు ఉన్నాయి. ప్రతి సెక్షన్ అత్యంత కీలకంగా ఉంది. ప్రతిదీ వెబ్ పోర్టల్‌కు లింక్ చేయాల్సి ఉంటుంది. దీంతో ముందుగా ఈజీగా ఉన్న వాటన్నింటినీ అమలు చేయనున్నారు. ఆ తర్వాత టెక్నాలజీని జోడించి, ఒక్కోదాన్ని అమలు చేసుకుంటూ వెళ్లనున్నారు. ఇప్పుడైతే రాష్ట్రవ్యాప్తంగా పోర్టల్ అందుబాటులోకి వస్తుంది. ఇకపై అందులోనే భూముల కొనుగోళ్లు, అమ్మకాలు జరుగుతాయి.

అయితే భూభారతి చట్టం అమలు, పోర్టల్ నిర్వహణలో ఏమైనా ఇబ్బందులు వస్తున్నాయా.. అనేది తెలుసుకునేందుకు మూడు మండలాల్లో అధ్యయనం చేయనున్నారు. ఇందుకోసం నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్, రంగారెడ్డి జిల్లాలోని కీసర, సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ మండలాల్లో వంద శాతం భూసమస్యలను పరిష్కరించే విధంగా ముందుకెళ్తున్నది. ఇంతకుముందు ధరణిలా కాకుండా రైతులు తమ భూమి వివరాలను తేలిగ్గా తెలుసుకునేలా భూభారతి పోర్టల్ రూపొందించారు. భూ భారతి చట్టాన్ని కలెక్టర్లు సమగ్రంగా అధ్యయనం చేయాలని, గతంలో రెవెన్యూ సమస్యల పరిష్కారాన్ని పట్టించుకోకుండా రైతులను న్యాయస్థానాలకు పంపారని, భూభారతి చట్టంలో రెవెన్యూ యంత్రాగమే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని, అప్పీల్ వ్యవస్థ ఉన్న విషయాన్ని రైతులు, ప్రజలకు వెల్లడించాలని తెలిపారు. భూ భారతి పైలెట్ ప్రాజెక్టు సదస్సులను నారాయణపేట జిల్లా మద్దూర్, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాల్లో నిర్వహిస్తారని, ఆయా మండల కేంద్రాల్లో సదస్సులకు కలెక్టర్లు కచ్చితంగా హాజరుకావాలని, ఆయా మండలాల్లో ప్రతి గ్రామంలో రెవెన్యూ సిబ్బందితో సదస్సులు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆయా సదస్సులకు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఇతర మంత్రులు హాజరువుతారని తెలిపారు.

# నెలాఖరుకు 15 నుంచి 20వేల ఉద్యోగ నోటిఫికేషన్

హైదరాబాద్, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ నిరుద్యోగులకు మంత్రి దామోదర్ రాజనర్సింహా శుభవార్త చెప్పారు. సోమవారం రాష్ట్ర సచివాలయలో మీడియా ప్రతినిధులతో ఆయన చిట్ చాట్ నిర్వహించారు. ఈ నెలాఖరు వరకు దాదాపు 15 నుంచి 20వేల ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటికే 55 వేల ఖాళీలను గుర్తించినట్లు చెప్పారు. నేడు జరిగే సబ్ కమిటీలో శాఖల వారీగా లెక్కలు తీయబోతున్నామని అన్నారు. ఆరోగ్యశాఖలో ఐదు వేలు, ఆర్టీసీలో మూడు వేలు, అంగన్ వాడీల్లో 14 వేల ఖాళీలను గుర్తించినట్లు తెలిపారు. ఈరోజు సమావేశం అనంతరం నెలాఖరు వరకు నోటిఫికేషన్ ఇస్తామని అన్నారు.

# హైదరాబాద్ నగర వాసులకు ఎండలనుండి బిగ్ రిలీఫ్

హైదరాబాద్, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): గత కొద్దిరోజులుగా ఎండల తీవ్రతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న హైదరాబాద్ నగర వాసులకు బిగ్ రిలీఫ్. నగరంలో పలు చోట్ల సోమవారం తేలికపాటి వర్షాలతో పాటు, కొన్నిచోట్ల ఓ మోస్తరు వర్షాలు కురవనున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నగరంలోని ఉత్తర, తూర్పు ప్రాంతాల్లో భారీ వర్షం కురవనున్నట్టు అధికారులు తెలియజేశారు. అనంతరం మల్కాజిగిరి, ఓయూ, బోడుప్పల్, నాగోల్, ఎల్బీ నగర్, వనస్థలిపురం, హయత్ నగర్లో మరికొద్ది సేపట్లో భారీ వర్షం కురవనున్నట్టు తెలిపారు. అదే విధంగా అదిలాబాద్, ఆసిఫాబాద్, మెదక్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలోనూ వానలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు.

# ఎమర్జెన్సీ పేరుతో రాజ్యాంగాన్ని హత్య చేసింది కాంగ్రెస్


హైదరాబాద్, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ఎమర్జెన్సీ పేరుతో రాజ్యాంగాన్ని హత్య చేసిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మండిపడుతూ ఆరోపించారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కిషన్ రెడ్డి. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పై ఫైర్ అయ్యారు. రాజ్యాంగం రాసిన అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా అవమానించిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే కాంగ్రెస్ హయాంలోనే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాలరాసి ఎమర్జెన్సీ విధించారని గుర్తు చేశారు. ఎమర్జెన్సీ పేరుతో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్నే హత్య చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు ఆనాడు ప్రజలు ఎదురుతిరిగి కాంగ్రెస్ కు బుద్ధి చెప్పారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళుతుందని, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచేలా చేసిన ఘనత మోడీ దేనని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# నాటి కేసీఆర్ పాలనలో జలకల.. నేటి కాంగ్రెస్ పాలనలో విలవిల

మొదటి పేజీ తరువాయి

సెలుక ఎదారి అవుతున్నాయని అన్నారు. నాడు కేసీఆర్ పాలన లో జలకళ నేడు అసమర్థ కాంగ్రెస్ పాలన లో విలవిల అని దుయ్యబట్టారు. నాడు ఇంటింటికి నల్లానీళ్లు నేడు ఆడబిడ్డల కండ్లల్లో కన్నీళ్లు అంటూ ఇది శ్రీశైలం, సాగర్ జలాశయాలను ఏపీ సర్కారు ఖాళీ చేస్తున్నా నోరెత్తని కాంగ్రెస్ సర్కారు తప్పిదమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కాళేశ్వరం నుండి నీళ్లు ఎత్తిపోసుకునే అవకాశం ఉన్నా కేసీఆర్ మీద కక్షతో రిజర్వాయర్లను, చెరువులు, కుంటలు నింపని కాంగ్రెస్ పాపమని ఫైర్ అయ్యారు. ఇక ఇది కాలం పెట్టిన శాపం కాదు తెలంగాణకు కాంగ్రెస్ పెట్టిన శరగోపం అని మాజీమంత్రి వ్యాఖ్యానించారు.

# పెంచిన రాజీవ్ యువ వికాసం పథకం గడువు



మొదటి పేజీ తరువాయి

వెనుకబడిన యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. ఈ స్కీమ్ ద్వారా అర్హులైన ప్రతీ నిరుద్యోగికి రుణాలు అందజేయనున్నది. మొత్తం 4,42,438 మంది లబ్ధిదారులకు రూ.8,083.23 కోట్లు ఇచ్చేందుకు రెడీ అయ్యింది. అయితే టెక్నికల్ ఇష్యూ వల్ల అనేకమంది దరఖాస్తూ చేసుకోలేకపోయారని గడువు పెంచాలని పెద్ద ఎత్తున డిమాండ్స్ వచ్చాయి. ఆదివారం ఎన్ఎస్‌యూఐ నేతలు సైతం సీఎం రేవంత్ రెడ్డి ని విజ్ఞప్తిని చేశారు. దీంతో గడువు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. స్కీమ్‌కు కావాల్సిన పత్రాలు

- ఆధార్‌కార్డు - రేషన్‌కార్డు, ఫుడ్‌సెఫ్టీ కార్డు
- మీ సేవ ద్వారా తీసిన క్యాస్ట్ అండ్ ఇన్‌కమ్
- పర్మినెంట్‌డ్రైవింగ్‌లైసెన్స్ - పట్టదారు పాస్‌బుక్
- దివ్యాంగులైతే సదరం సర్టిఫికెట్ - దరఖాస్తుదారుడి ఫొటో
- లబ్దిదారుడి గ్రూపునకు సంబంధించి మండల స్థాయి కమిటీ సర్టిఫై చేసిన కాపీ.

# ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు



మొదటి పేజీ తరువాయి

పోలీసులు అనుమతించలేదు. మొదటి అంతస్తులోకి వెళ్లేందుకు అనుమతి లేదని అడ్డ తగిలారు. దీంతో ఎమ్మెల్సీ కవిత సహా నాయకులంతా గ్రౌండ్ ఫ్లోర్ లో బైఠాయించి జై భీమ్ నినాదాలు చేశారు.పోలీసులపై ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు చేశారు. అనంతరం మొదటి అంతస్తులోకి వెళ్లి నివాళుర్పించేందుకు పోలీసులు అనుమతించారు. దీంతో అంబేద్కర్ విగ్రహానికి బీపీ మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్ యాదవ్ మండల్, ఇతర నాయకులతో కలిసి ఆమె నివాళులర్పించారు.

అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ మహనీయులను అగౌరవ పరచడం ఏమాత్రం మంచిది కాదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కేసీఆర్ మీద అక్కసుతోనే 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించలేదని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తానని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకే అంబేద్కర్ విగ్రహం వద్దకు రాలేదని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదన్న విషయం ముఖ్యమంత్రి గమనంలోకి తీసుకొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించాలని డిమాండ్ చేశారు.

# సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్రయాణానికి ప్రత్యేక విమానం

హైదరాబాద్, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ఆటగాళు వివిధ స్టేడియాలకు ప్రయాణించేందుకు సరికొత్త విమానాన్ని రూపొందించిన విషయం తెలిసిందే. ఈ విమానాన్ని ఎయిర్ ఏషియా నడుపుతోంది. ఇందులో భాగంగానే విమానాన్ని సన్ రైజర్స్ లోగోతో తలుక్కున మెరుస్తోంది. ఈ ఎయిర్ ఏషియా విమానానికి సంబంధించిన ఫోటోను హైదరాబాద్ జట్టు తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా అభిమానులతో పంచుకుంది. ఇందుకు సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఆరెంజ్ ఆర్మీ కొత్త విమానం బాగుందని, మన టీమ్ లానే విమానం దూసుకెళ్తోంది. అని నెటిజన్లు ప్రశంసలు తెలియజేస్తున్నారు. కాగా, బడ్జెట్ ఎయిర్ లైన్స్ అయిన ఎయిర్ ఏషియా భాగస్వామిగా సన్ రైజర్స్ హైదరాబాద్ వ్యూహాత్మక భాగస్వామ్యంలోకి ప్రవేశించిన విషయం విదితమే. ఈ ఐపీఎల్ సీజన్ ముగిసేంత వరకు ఎయిర్ ఏషియాతో హైదరాబాద్ జట్టు ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా మ్యాచ్‌లు ఆడే వేదిక వద్దకు ఎయిర్ ఏషియా విమానం ఆటగాళ్లను తీసుకెళ్తుంది. ఇతర టీమ్‌ల ప్లేయర్లు కూడా విమానాల్లోనే ఇతర స్టేడియాలకు వస్తుంటారు. ఇక, ఈ ఐపీఎల్లో సన్‌రైజర్స్ మళ్లీ ఫామ్‌లోకి వచ్చింది. 6 మ్యాచ్ ల్లో 2 విజయాలు, 4 ఓటములతో లీగ్ టేబుల్లో 9వ స్థానంలో కొనసాగుతోంది. వరుసగా 4 ఓటముల తర్వాత పంజాబ్ కింగ్స్ పై అద్భుతమైన విజయం సాధించి ప్లే ఆఫ్ రేసులోకి వచ్చింది.

# దేశ వ్యాప్తంగా డాక్టర్ అంబేద్కర్ కు నివాళ్లు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం దేశం ఆయనకు నివాళులర్పించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపాధ్యక్షుడు జగదీప్ ధన్‌ఖర్, ప్రధాని నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, రాజ్యసభలో సభాపక్ష నేత జేపీ నడ్డా, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్రమంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ప్రజాప్రతినిధులు సోమవారం ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లోని డాక్టర్ అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ సామాజిక సంస్కర్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్తగా తన జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేసిన అనేక మంది ప్రముఖులు. బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ సమాజంలోని అణగారిన వర్గాలపై సామాజిక మరియు కుల వివక్షను అంతం చేయడానికి తన జీవితాంతం నిరంతరం కృషి చేశారు. వినయపూర్వకమైన ప్రారంభం నుండి, ఆయన స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయ మరియు న్యాయ మంత్రిగా కొనసాగారు. 1990లో మరణానంతరం ఆయనకు భారతదేశ అత్యున్నత పౌర గౌరవం, భారతరత్న లభించింది.

# గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ప్రభుత్వం కీలక అడుగు



మొదటి పేజీ తరువాయి

అఫిడవిట్ దాఖలు చేసింది. హైదరాబాద్ లోని ప్రభుత్వానికి చెందిన కంచ గచ్చిబౌలి భూములను వేలం వేసేందుకు సర్కార్ సిద్ధం కాగా అవి హెచ్సీయూ భూములని, జీవ వైవిధ్యం గల ప్రాణులు, వృక్షాలు ఉన్నాయంటూ వర్శిటీ విద్యార్థులు, పౌర సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ వ్యవహారం సుప్రీంకోర్టు వరకు వెళ్ళగా ప్రభుత్వాన్ని కౌంటర్ దాఖలు చేయమని ఆదేశాలు చేసింది న్యాయస్తానం. అలాగే తదుపరి విచారణ జరిగే వరకు ఆ భూముల్లో ఎలాంటి విచారణ జపరాదని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ ఈ వ్యవహారాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని కేంద్ర సాధికారిక కమిటీని నియమించింది. అయితే ఈ వివాదానికి సంబంధించిన తదుపరి విచారణ ఈనెల 16న జరగనుండగా ప్రభుత్వం సోమవారం సుప్రీంకోర్టులో ఆయా భూములు తమవేనంటూ పూర్తి వివరాలతో కూడిన అఫిడవిట్ దాఖలు చేసింది. దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఈ వివాదంపై సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

# గిగ్ వర్కర్లకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్

మొదటి పేజీ తరువాయి

ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని తుది ముసాయిదాను రూపొందించాలని సూచించారు. సోమవారం సచివాలయంలో గిగ్ వర్కర్లు, యూనియన్ల ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, జయేష్ రంజన్, సంజయ్ కుమార్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత, బీమా సదుపాయం, ఇతర హక్కులను కల్పించేలా కార్మిక శాఖ తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్ ఫామ్ వర్కర్స్ బిల్లు ముసాయిదాను తయారు చేసింది. అందులో పొందుపరిచిన అంశాలను అధికారులు ఈ సమావేశంలో సీఎంకు వివరించారు. తయారు చేసిన ముసాయిదాకు పలు మార్పులు చేర్పులను సీఎం సూచించారు. కార్మికుల భద్రతకు ప్రాధాన్యమివ్వడం తో పాటు కంపెనీలు, అగ్రిగేటర్లకు మధ్య సమన్వయం, సుహృద్భావం ఉండేలా కొత్త చట్టం ఉండాలని సీఎం సూచించారు. ఈ బిల్లు ముసాయిదాను వెంటనే ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచి, ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ డెలివరీ, ట్రాన్స్ పోర్ట్, ప్యాకేజీ డెలివరీల్లో దాదాపు 4 లక్షల మంది గిగ్ వర్కర్లు పని చేస్తున్నారని, అన్ని వర్గాల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరించాలని సీఎం సూచించారు. వీటితో పాటు అధికారులు ఈ ముసాయిదాలో పొందుపరిచిన అంశాలపై తుది కసరత్తు చేయాలని, అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని ఈ నెల 25వ తేదీ నాటికి బిల్లు తుది ముసాయిదాను సిద్ధం చేయాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేసే అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన మే డే రోజున ఈ బిల్లును అమల్లోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. గిగ్ వర్కర్లు, ప్లాట్ ఫామ్ వర్కర్ల భద్రతకు చట్టం తెస్తామని ఎన్నికలకు ముందే హామీ ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. దేశంలోనే మొదటి సారిగా గిగ్ వర్కర్లకు ప్రమాద బీమాను అమలు చేశామని చెప్పారు. గిగ్, ప్లాట్ ఫాం వర్కర్లు మరణిస్తే రూ.5 లక్షల ప్రమాద బీమాను అందించేలా 2023 డిసెంబర్ 30న తమ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కొత్తగా అమలు చేసే చట్టం కూడా దేశానికి తెలంగాణ మార్గదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు.





# ప్రజావాణి కార్యక్రమంపై సీఎం రేవంత్ సమీక్షా

హైదరాబాద్, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మహాత్మజ్యోతిభా పూలే ప్రజా భవన్‌లో వారంలో రెండు రోజులు కొనసాగుతున్న ప్రజావాణిలో ప్రజలు ఇప్పటివరకు సమర్పించిన అర్జీలు, వాటిలో ఎన్ని పరిష్కారమయ్యాయి. అర్జీల పరిష్కారానికి అధికారులు అనుసరిస్తున్న విధానాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్యతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ విభాగాలకు ప్రజావాణిలో ప్రత్యేక డెస్క్‌లు ఏర్పాటు చేశామని, గల్ఫ్ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అర్జీదారులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అత్యవసరమైన అర్జీలుంటే అక్కడికక్కడే పరిష్కరిస్తామని, అంబులెన్స్ సదుపాయం కూడా ప్రజావాణి జరిగే రోజుల్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు 117 సార్లు ప్రజావాణి నిర్వహించగా, అందులో 54619 అర్జీలను ప్రజలు నమోదు చేసుకున్నారు. వీటిలో 68.4 శాతం (37384) అర్జీలు పరిష్కారమయ్యాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజావాణి అర్జీలను పరిష్కరించేందుకు మరింత పారదర్శకమైన, సమర్థవంతమైన విధానాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజాభవన్‌లో జరిగే ప్రజావాణి డ్యాష్ బోర్డుతో అనుసంధానం చేయాలని చెప్పారు. దీంతో మండలస్థాయిలో, డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయిలో పరిష్కారమయ్యే అంశాలు వెంటవెంటనే అక్కడికక్కడే పరిష్కారమవుతాయని ముఖ్యమంత్రి సూచించారు. ప్రజావాణి డ్యాష్ బోర్డు యాక్సెస్‌ను తనకు అందించాలని, ముఖ్యమంత్రికి లైవ్ యాక్సెస్ ఉండేలా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో తాను ఎక్కడ ఉన్నా ప్రజావాణి అర్జీల పరిష్కారం తీరును, ప్రజల నుంచి ఎలాంటి విజ్ఞప్తులు వస్తున్నాయో తెలుసుకునే వీలుంటుందని అన్నారు. అర్జీల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయటం వేగవంతమవుతుందని అన్నారు. అర్జీల వివరాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల సమాచారాన్ని ఆన్ లైన్‌లో పారదర్శకంగా అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, వాటి అమలు పురోగతి పారదర్శకంగా అందరూ తెలుసుకునేందుకు వీలుగా ఉండేలా ఈ పోర్టల్ రూపొందించాలని సూచించారు. ప్రజల వ్యక్తిగత భద్రతకు ఇబ్బంది లేకుండా అమల్లో ఉన్న చట్టాల ప్రకారం ఏయే సమాచారాన్ని గోప్యంగా ఉంచాలి. వేటిని ప్రజలకు అందుబాటులో ఉంచాలనేది ముందుగా సమీక్షించుకోవాలన్నారు. అధికారుల స్థాయిలో కమిటీ వేసి అందుకు సంబంధించిన మార్గదర్శకాలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# కంచ గచ్చిబౌలి భూముల వివాదం పై స్పందించిన ప్రధాని



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): భారత ప్రధాని నరేంద్ర మోడీ మొట్టమొదటి సారి కంచ గచ్చిబౌలి భూముల వివాదం పై స్పందించారు. హర్యానా రాష్ట్రంలో పర్యటిస్తున్న మోడీ, సీఎం నాయబ్ సింగ్ సైనీతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాంలపై విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకు రాజకీయాలు అధికారం కోసం కాదు. సేవ కోసం ఒక మాధ్యమం, అందుకే బీజేపీ చెప్పినట్లే చేస్తుంది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలో ఏం జరుగుతోంది అక్కడి ప్రజలకు తెలుసు. వారు ప్రజలకు ద్రోహం చేస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి వస్తువు ఖరీదుగా మారిపోయింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అడవులపై బుల్డోజర్లను నడుపుతోంది. కేంద్ర ప్రభుత్వం పర్యావరణాన్ని కాపాడుతూ వస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అటవీ సంపదను సర్వనాశనం చేస్తూ ఆడవులపై బుల్డోజర్లు నడపడంలో బిజీగా మారిందంటూ హెచ్ సీయూ భూముల వ్యవహారంపై ప్రధాని సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చేందుకు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ నేతలు మోసం చేశారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని మోడీ అన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

## మహనీయునికి నివాళులు ఆత్మకూరులో ఘనంగా అంబేద్కర్ 134 జయంతి వేడుకలు





ఆత్మకూర్ ఏప్రిల్ 14 తీన్మార్ న్యూస్: - వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణ మున్సిపల్ కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు అంబేద్కర్ యువజన నూతన అధ్యక్షులు గాలి పంపు శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి ఎం.వి.రామన్ హై స్కూల్ అధినేత మాజీ ఎంపీపీ డాక్టర్ శ్రీధర్ గౌడ్,ఆత్మకూర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవి కుమార్ యాదవ్,మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించిన అనంతరం దేశమంత ఉత్సవాలు చూసుకుంటే నా దేశానికి ఒక ప్రత్యేకమైనటువంటి రాజ్యాంగం కావాలని ఆలోచించినటువంటి గొప్ప మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆర్ పరమేష్, నల్గొండ శ్రీనివాసులు,రహమతుల్లా, తులసిరాజ్ ,మొగిలి గంగాధర్ గౌడ్, అక్షర స్కూల్ దామోదర్ ,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరేశలింగం, కోటేష్ ,గడ్డమీద శ్రీనివాసులు, దళిత సంఘాల నాయకులు ఏకే కురుమూర్తి, పాపారాయుడు, లింగన్న, బాలమణి ,డ్రైవర్ భగవంతుడు, లక్ష్మన్న ,మాసన్న, జానకి రాములు ,దండు శ్రీను ,శోభన్ బాబు ,చందు ,పట్నం కురుమూర్తి, డాక్టర్ కృష్ణ, కర్రే శ్రీను, సిద్దు, రాంబాబు, బోరెల్లి రాము ,దండు రవి, పండ్ల బుచ్చన్న ,భగవంతు ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సంఘాల , మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

## జ్ఞానం మానవత జీవితానికి పునాది చాటిన మహనీయుడు అంబేద్కర్

**ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు**







ఆత్మకూరు ఏప్రిల్ 14 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు గట్టు బాలరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అంబేద్కర్ విగ్రహానికి పలువురు ప్రముఖులు నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులు బిసి యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు బహుజన మేధావి ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి అకాల బాబుగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్ఞానం మానవ జీవితానికి పునాది అని చాటి చెప్పిన భారతదేశ రాజ్యాంగం నిర్మాత సమ సమాసమాజానికి స్పాప్నికుడు బడుగు బలహీన వర్గాలు అనగారిన అనగదొక్కబడుతున్న వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకై మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించిన అనంతరం దేశమంత ఉత్సవాలు చూసుకుంటే నా దేశానికి స్వతంత్రం సిద్ధించిన అనంతరం భారత రాజ్యం కావాలని ఆలోచించినటువంటి మహెూన్నత గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ శాఖ చైర్మన్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూరు ఏప్రిల్ 14 తీన్మార్ న్యూస్: - తెలంగాణ రాష్ట్ర నూతన బాలల హక్కుల సంరక్షణ చైర్మన్గా నియమితులైన కొత్తకోట సీతా దయాకర్ రెడ్డిని సోమవారం రోజు ఆత్మకూరు మండలం శ్రీ వెంకటేశ్వర మెడికల్ స్టోర్ అధినేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాండూర్ సుదర్శన్ శెట్టి ఆత్మకూరు పట్టణ కేంద్రానికి విచ్చేసిన బాలల హక్కుల శాఖ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించారు.



## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. సోమవారం బస్టాండ్ సెంటర్ వద్ద ఏప్రిల్14వ తేదీన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకుని జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డి.సి.పి.రాజమహేంద్ర నాయక్, ఏ.సి.పి. నితిన్ చేతన్, ఆర్డీఓ గోపిరామ్ ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. సభను జ్యోతిప్రజ్వలన గావించి ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి పండుగ వాతావరణం కల్పించారు. డాక్టర్ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో అసాధారణ ప్రతిభా శాలి అంబేద్కర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు పారనంది వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాత, షెడ్యూల్ కులముల మార్గదర్శకులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రపంచంలో చిన్న చిన్న దేశాలు సాధించని స్వేచ్ఛ భారతదేశం సాధించిందంటే అది డాక్టర్ అంబేద్కర్ కృషి అన్నారు. అన్ని దేశాలనుండి స్వీకరించిన అంశాలతో రాజ్యాంగం రూపొందించడం జరిగిందని, మేధావుల ఆలోచనల వలననే మనం ఈ రోజు ప్రజాస్వామ్యంతో స్వేచ్ఛ, స్వతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఆనందంగా జీవిస్తున్నామన్నారు. ఉన్నత భావాలతో రచించిన రచనలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొని, జీవితాలను ప్రభావితం చేశాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజలు కడుపునిండా భోజనం చేయాలని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమంలో తాను స్వయంగా పాల్గొని లబ్దిదారుల ఇంటికి వెళ్లి భోజనం చేయడం జరిగిందని, వారి కుమారుడు ఉన్నత విద్య అభ్యసించడం అంబేద్కర్ రచించిన రచనలే కారణమన్నారు. అలాగే

రాజీవ్ యువ వికాస పథకం ప్రవేశపెట్టి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, ఆర్థికాభివృద్ధికి బాటలు వేయాలని అర్హులైన వారినుండి దరఖాస్తులు కోరుతున్నదని, అత్యధికంగా రుణాలు పొంది జీవనోపాధికి మార్గం సుగమం చేసుకోవాలని అంది వచ్చిన ఈ సదవకాశాల ను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం స్వేచ్ఛను, సమానత్వాన్ని ప్రసాదించిందని, సమాజంలో ప్రజలందరూ ఆనందంగా జీవించేందుకు రాజ్యాంగం దోహదపడిందన్నారు. పేదలకు అండగా ఉంటానని, అంబేద్కర్ ఆలోచనలు, ఆశయ సాధనకు కట్టుబడి ఉంటానని, ఐక్యతతో మనమందరం ముందడుగు వేయాలన్నారు.

విద్యనే అభివృద్ధికి పునాది అని, ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. ఏ అవకాశాలు లేని రోజుల్లోనే అంబేద్కర్ ఎన్నో అవాంతరాలు అధిగమించి ఉన్నత విద్య అభ్యసించారంటే ప్రతి ఒక్కరూ ఆలోచించాలని, వారు అందించిన అవకాశాలను వినియోగించుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలన్నదే తన కోరిక అన్నారు. అనంతరం సహపంక్తి భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరామ్, జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి డాక్టర్ విక్రమ్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవి లత, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రభాకర్, దూసరి ధనలక్ష్మి, బానోతు ధర్మభిక్షం, ప్రధాన కార్యదర్శి కన్నారపు శివ శంకర్, బొట్ల శేఖర్, గద్దల కిషోర్, గద్ద సాయికుమార్, ఉత్సవ కార్యదర్శి గజ్వేల్లి ప్రతాప్, పాలమాకుల జితేందర్, పత్రి నరసయ్య, వాంకుడోత్ అనిత, బక్క శ్రీను, కోశాధికారి సుద్దాల కుమార్ స్వామి, సహాయ కోశాధికారి, బత్తిని యాదయ్య సమన్వయ కమిటీ డాక్టరు పి సుగుణాకర్ రాజు, డాక్టర్ సిహెచ్ రాజమౌళి, పసుల ఎటేల్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ లింగమూర్తి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డాక్టర్ వంశీ, డాక్టర్ బాలాజీ, డాక్టర్ కరుణాకర్ రాజు, నీర్మల రాములు, గిరిమల్లె రాజు, బొట్ల నర్సింగరావు, డాక్టర్ ప్రీతి దయాల్, గద్దల నరసింగరావు, గదపాక రామ్ చందర్, మల్లిగారి రాజు, మల్లి గారి మధు, నక్క సురేష్, జోగు ప్రకాష్, రాగల్ల ఉపేందర్, పైసా రాజశేఖర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గిరిమల్ల రాజు, ఉపాధ్యక్షుడు బొట్ల రమేష్, బొల్లపల్లి శ్రీనివాస్, ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జనగామ జిల్లా అధ్యక్షుడు పులి శేఖర్, ప్రతినిధులు, నాయకులు, పోలీస్ అధికారులు, టి.ఎస్.ఎస్. కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై మనువాదుల దాడిని ప్రతిఘటించడమే అంబేద్కర్ ఇచ్చే నివాళి



భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని రాజ్యాంగం స్థానంలో మను ధర్మ శాస్త్రాన్ని తీసుకురావాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్న మనువాద భావజాల ప్రతినిధి అయిన కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న చర్యలను ప్రతిఘటించి భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామిక హక్కులను రక్షించుకోవటమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఇచ్చే నిజమైన నివాళి అని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి అన్నారు. చర్ల మండల కేంద్రంలో జరిగిన అంబేద్కర్ జయంతి సభలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ జీవిత కాలం అంతా కుల అసమానతల పైన అంటరానితనం పైన పోరాటం చేశారని కొనియాడారు. ఆధునిక భారతదేశంలో కులతత్వం, కుల అసమానతలు మరింత పెరుగుతున్నాయని కొత్త రూపాల్లో కులం, మతం పేరిట సాగుతున్నాయని పేర్కొన్నారు. అంబేద్కర్ ప్రభుత్వ రంగం బలంగా ఉండాలని సామాజిక న్యాయం ప్రభుత్వ రంగం తోటే సాధ్యమని అంబేద్కర్ విశ్వసించారని పేర్కొన్నారు. పరిశ్రమలు, భూములు, గనులు, ఖనిజాలు, ప్రకృతి వనరులు ప్రభుత్వం చేతిలో ఉండి సమాజ ప్రగతికి తోడ్పడాలని అంబేద్కర్ భావించారని అందుకు విరుద్ధంగానే కేంద్ర ప్రభుత్వ పాలన సాగుతుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ సామాజిక న్యాయానికి గొడ్డలి పెట్టి లాంటిదని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగం బలహీన పడిపోవటం మూలాన రిజర్వేషన్లకి పెను ప్రమాదం ఏర్పడిందని పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉండాలన్న, సామాజిక న్యాయం సాధించబడాలన్న ప్రైవేటీకరణ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఇతర ప్రజానీకంతో కలిసి సంఘటితమైన సమరశీల పోరాటాలు నిర్వహించాలని తద్వారా మాత్రమే రాజ్యాంగం కల్పించబడిన హక్కులకు రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామిక హక్కుల్ని కార్మిక హక్కుల్ని కాలరాస్తుందని పేర్కొన్నారు. కార్మిక హక్కులపై దాడి రాజ్యాంగం పై జరుగుతున్న దాడిలో భాగమేనని సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి పేర్కొన్నారు. నాలుగు లేబర్ కోడ్ ల ను తీసుకురావడం ద్వారా దోపిడీని తీవ్రతరం చేయడం కార్పొరేట్ కంపెనీలకు లాభాలు కూడా పెట్టండి కేంద్ర ప్రభుత్వ విధానంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. మను ధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగం స్థానంలోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని అందుకోసమే రాజ్యాంగబద్ధమైన సంస్థలన్నీటిని నిర్వీర్యం చేస్తుందని పేర్కొన్నారు. రాజ్యాంగం పరిరక్షణ కోసం మనువాద భావజాలంపై రాజ్యాంగాన్ని ఆయుధంగా చేసుకుని పోరాడాలి పిలుపునిచ్చారు. బిఎస్ రామయ్య భవన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినివాళు ళుఅర్పించారు. సభకు కెవిపిఎస్ మండల కార్యదర్శి మచ్చా రామారావు అధ్యక్షత వహించగా సిఐటియు మండల కన్వీనర్ పాయం రాధాకుమారి తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి కారం నరేష్ ఐద్వా మండల కార్యదర్శి పొడుపుకంటి సమ్మక్క వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బందేల చంటి సిఐటియు మండల నాయకులు ఆటో యూనియన్ అధ్యక్షులు పామరు. బాలాజీ ,రైతు సంఘం మండల నాయకులు నవీన్ సిఐటియు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం విజయశీల మండల అధ్యక్షురాలు నాగమణి వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు షారోని ఆదివాసి గిరిజన సంఘం నాయకురాలు వరలక్ష్మి సిఐటియు నాయకులు స్వరూప లక్ష్మి సత్యవతి సుభద్ర రైతు సంఘం నాయకులు కాంతయ్య వెంకటేశ్వర్లు ఆటో యూనియన్ నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి

### అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలలో

### పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యడవల్లి వీరబాబు



సూర్యాపేట, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సమ సమాజం కోసం నిరంతరం పోరాటం చేసిన గొప్ప మహానుభావుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ని. వర్గ రహిత సమాజం కోసం భావితరాలకు బంగారు భవిష్యత్తుని ఇయ్యాలనే ఉద్దేశంతో భారత రాజ్యాంగాన్ని రచించి అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరగాలంటే ఓటు హక్కు అనే ఒక ఆయుధం ప్రతి ఒక్కరి చేతులలో ఉండాలని ముందు తరాలకు దిక్సూచి చేసిన మహాను భావుడు అని కొనియాడినారు.

## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



భూపాలపల్లి, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి టౌన్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు జరుపుకోవడం జరిగింది.

తీన్మార్ మల్లన్న టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. స్వేచ్ఛాయుత జీవితాలకు పూల పాటలు వేసిన అంబేద్కర్ గారి అడుగుజాలలో యావత్ దేశ ప్రజలు పయనించాలి అంబేద్కర్ ఆశయాల అనుకూలంగా యువత పనిచేయాలని ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని అనుసరిస్తూ జీవన విధానం కొనసాగించాలి రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను పేద ప్రజల పక్షాన నిలబడి కాపాడాలని రవి పటేల్ విజ్ఞప్తి చేశారు. ఈ దేశ ప్రజలకు ఏప్రిల్ 14వ తారీకు పండుగ రోజుగా ప్రతి ఒక్కరు జరుపుకుంటున్నారు. ఈ పండుగలు తీన్మార్ మల్లన్న టీం భాగస్వాములైనందుకు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఇందులో తీన్మార్ మల్లన్న జిల్లా కమిటీ నాయకులు పెనుగాల పనిరాజ్ సామల చంద్రశేఖర్ భద్రయ్య సమ్మయ్య తదితరులు పాల్గొని ఘన నివాళులు అంబేద్కర్ కి అర్పించారు.

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించే అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ వారోత్సవాల గురించి హనుమకొండ జిల్లా అగ్నిమాపక అధికారి కొండం జయపాల్ రెడ్డి మాట్లాడుతూ అగ్నిమాపక శాఖ వారోత్సవాల మొదటి రోజైన ఏప్రిల్ 14వ తేదీన దేశంలోని అగ్నిమాపక సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లాలోని స్కూళ్లు, కాలేజీలు, పెట్రోల్ బంకులు, సినిమా హాళ్లు, కోల్డ్ స్టోరేజీలు, పరిశ్రమలు, మొదలైన వాటిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు, ఆస్తి ప్రాణ నష్టం సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై యాజమాన్యాలకు, విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు హనుమకొండలోని అగ్నిమాపక కేంద్రం **8712699304, 8712699305**, పరకాల అగ్నిమాపక కేంద్రం **8712699306, 8712699307** ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. అగ్ని ప్రమాద సమాచారం త్వరగా తెలియజేస్తే ప్రమాద నష్టం ఎక్కువగా జరగకుండా చూడవచ్చునని ప్రజలకు సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర అధికారులు ఎల్. దయాకర్, వి. భద్రయ్య, హనుమకొండ పరకాల అగ్నిమాపక కేంద్రాల ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం

### రాష్ట్ర మంత్రి కొండా సురేఖ
### అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్ కరపత్రాన్ని ఆవిష్కరించిన మంత్రి
### ఈ నెల 14 నుండి 20 వరకు అగ్ని మాపక వారోత్సవాలు



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం అని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ సివిల్ డిఫెన్స్ విభాగం ఈ నెల 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్ని మాపక వారోత్సవాల నేపథ్యం లో వరంగల్ జిల్లా ఆధ్వర్యం లో రూపొందించిన పోస్టర్ (గోడ పత్రిక) పాంప్లెంట్ (కరపత్రం) ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఒక అతి చిన్న నిప్పురవ్వను అలక్ష్యం చేసినా అది మనకు అతి ఘోరమైన ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలిగించవచ్చని, దేశసంపద ధ్వంసం కావచ్చని కాబట్టి అగ్ని విషయంలో ఏమాత్రం అజాగ్రత్త పనికిరాదని సూచించారు. ఏదైనా అగ్ని ప్రమాదము సంబంధించిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల నష్టాన్ని అరికట్టొచ్చని ముఖ్యంగా గృహిణులు దేవుని వద్ద దీపాలు పెట్టే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, షాపింగ్ మాల్స్ హాస్పిటల్స్ ఇండస్ట్రీస్ లలో అగ్నిమాపక విభాగం వారు జాగ్రత్తలను సూచిస్తారని నిర్మాణాలు చేపట్టే క్రమంలో ఖచ్చితంగా వారు సూచించే పద్ధతులను పాటించాల్సి ఉంటుందని అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు దాన్ని అరికట్టడానికి ఫైర్ ఫైటింగ్ వంటి ప్రక్రియల ద్వారా అగ్ని కీలలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు చేపడతారని అన్నారు. వేసవి కాలం నేపథ్యంలో అగ్ని ప్రమాదాలు సంబంధించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఇందుకు సంబంధించి అగ్నిమాపక విభాగం వారు రూపొందించిన కరపత్రాలు గోడపత్రాల ద్వారా ప్రజలు అవగాహన పొంది ప్రమాదాలు సంభవించకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి కార్పొరేటర్ లు ప్రవీణ్ కుమార్ భోగి సువర్ణ సురేష్ దిడ్డి కుమారస్వామి డిఎఫ్ఓ కే వి సతీష్ కుమార్ ఎస్ఎఫ్ఓ రాజేశ్వర్ రావు జమేధార్ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**ఘనంగా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవం**



హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి మాత్రమే చెందిన వారు కాదని బిఆర్ అంబేద్కర్ అందరివాడు అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవం సందర్భంగా హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ పశ్చిమ, స్టేషన్ ఘనపూర్, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కెఆర్ నాగరాజు, రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ ఖుస్రూ పాషా, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే తమకు ఎంపీ, ఎమ్మెల్యేలుగా ఈ అవకాశాలు లభించాయని అన్నారు. రాజ్యాంగం ద్వారా దేశంలోని పౌరులందరికీ ఓటు హక్కు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేనని పేర్కొన్నారు. రాజ్యాంగంలో హక్కులు, బాధ్యతలతో పాటు సామాజికంగా ఆర్థికంగా సమ సమాజం నిర్మించాలని ఆకాంక్షించారని అన్నారు. భారతదేశం అద్భుతంగా అభివృద్ధి సాధించాలని కాంక్షించి రాజ్యాంగం ద్వారా గొప్ప సందేశాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. రాజ్యాంగం గొప్పతనాన్ని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని గ్రామాల్లోని చివరి ఇంటి వరకూ కి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజానికి గొప్ప సందేశానిచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## దొంగతనాల నుండి పందులను రక్షించుకోవాలి

**పందుల పెంపకదారులతో సిఐ శివకుమార్ సమీక్ష**



అమరచింత ఏప్రిల్ 14 తీన్మార్ న్యూస్: - వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో పందుల పెంపకదారులతో ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ అమరచింత సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ సమావేశం నిర్వహించారు. పందుల పెంపకదారులు దొంగతనాల నుండి పందులను ఏ విధంగా రక్షించాలో పందుల గుడిసెల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ మధ్యకాలంలో పందుల దొంగతనాలు జరుగుతున్నందువలన ఎవరైనా అనుమాన స్పందనంగా వ్యక్తులు ఉన్నట్టయితే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని పందుల పెంపకదారులకు సిఐ సూచించారు. దొంగతనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన తగు సూచనలను జాగ్రత్తలను సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి శివకుమార్ అమరచింత సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్యాటరీలు టేప్ రికార్డుల దొంగ పట్టివేత

**అమరచింత పోలీస్ శాఖ సిబ్బందిని అభినందించిన సీఐ శివకుమార్**



అమరచింత ఏప్రిల్ 14 తీన్మార్ న్యూస్:- అమరచింత పట్టణానికి చెందిన బుడబుక్కల రవి మరియు ముష్టి రాజశేఖర్ వారి ఆటోలో ఏప్రిల్ 12వ తేదీన ఆటోలో ఉన్న బ్యాటరీలు మరియు పేపిరికాలను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకొని వెళ్లిపోయారని ఫిర్యాదు ఇవ్వగా అట్టి ఫిర్యాదులపై 62/2025 మరియు 63/2025 కేసులు నమోదు చేశామని అట్టి కేసుల దర్యాప్తులో భాగంగా నిందితుడైన జహంగీర్ అమరచింత గ్రామానికి చెందిన వ్యక్తిని సోమవారం రోజు భగత్ సింగ్ విగ్రహం దగ్గర వెహికల్ చెకింగ్ చేస్తుండగా పట్టుకొని విచారించగా అట్టి దొంగతనం అతడే చేశాడని ఒప్పుకోప్పుకున్నాడని అతని నుండి మూడు బ్యాటరీలు మరియు రెండు టేప్ రికార్డులను వాటి యొక్క విలువ 24500 స్వాధీనం చేసుకొని అట్టి వ్యక్తిని అరెస్టు చేసి జుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులోహాజరు పరచడమైనదని ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ అమరచింత సబిన్స్పెక్టర్ సురేష్ తెలిపారు. ఇట్టి కేసును చేదించిన అమరచింత ఎస్సై సురేష్ ను మరియు అమరచింత పోలీస్ శాఖ సిబ్బందిని ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ అభినందించారు.

# బడుగు వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): అంటరాని తనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన అవమానాలకు ఆయధంగా మలచుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ సంక్షేమ శాఖ మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మరియు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలసి పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, అబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో అయన మాట్లాడుతూ ఒక్క రోజే కాదని ప్రతి రోజు ఆ మహనీయుని తలచుకోవాలని చెప్పారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని చెప్పారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని చెప్పారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని, అందరి వాడని చెప్పారు. సమాజిక ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని, ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు అంబేద్కర్ అని చెప్పారు. అంబేద్కర్ జయంతి మనందరికి పెద్ద పండుగ అని చెప్పారు. మహనీయుల సిద్ధాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు. మనందరి అరాధ్యదైవం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని చెప్పారు. మానవాళికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అని కొనియాడారు. మానవాళి జీవన మనుగడ ముందుకు సాగేందుకు ఆయన జీవితం ఆదర్శమని చెప్పారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారని చెప్పారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అని, అన్ని రంగాలకు ఆరాధ్యుడని చెప్పారు. సామాజిక రుగ్మతలను అనుభవించి భావితరాల భవిష్యత్తుకు రుగ్మతలు అడ్డుకారాదని హక్కులు కల్పించారని చెప్పారు. చదువే మార్పుకు మూలమని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని చెప్పారు. చదువు మనిషికి మూడో నేత్రమని కలెక్టర్ అన్నారు. బిఆర్.అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తి భారత గడ్డపై ఉండడం ఎంతో గర్వ కారణమన్నారు. బిఆర్. అంబేద్కర్ ఇచ్చిన గొప్ప ఎనలేని సంపద రాజ్యాంగం వల్లనే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అనసూర్య, హనుమంతరావు సూపర్డెంట్ , ప్రసాద్ సీనియర్ అసిస్టెంట్, ఉత్సవ కమిటీ సభ్యులు కమిటీ కన్వీనర్ మారపాక రమేష్, కో కన్వీనర్లు కొప్పురి నవతన్ కుమార్, వేమూరి లక్ష్మి భాయ్, సంభారపు నాగేందర్, కనుకుంట్ల నిర్మల, మెదని లక్ష్మీ బాయి, ఎంట్రీ భార్గవి, కూరపాటి రవీందర్, కమిటీ మెంబర్లు బడిలక పుష్పలత, సిరిమల్లె కుమారస్వామి, కర్ష రత్నకుమారి, రెంటపల్లి మాధవి, గంధం కల్పన, మద్దెల సాయి సుధీర్, కొచ్చర్ల కమలా రాణి, సొల్లు రవి కిరణ్, దాసరి శ్రీనివాస్, బొమ్మెర శ్రీనివాస్, బొంకూరి పరమేష్, మోదుగు జోగారావు, సిరిగిరి మురళి, కొప్పుల సంజయ్ మహారాజ్, పాలెపు దుర్గేష్, కుంపటి నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం

**జిల్లా వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు**



జనగామ జిల్లా, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు జిల్లాలోని చిల్పూర్, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, లింగాల ఘన్పూర్, తరిగొప్పుల, జనగామ మండలాల్లో నిన్న సాయంత్రం కురిసిన అకాల వర్షానికి, వడగండ్ల వానకు నష్టపోయిన మామిడి తోటలు, వరి పంటలను జిల్లా వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు రామారావు నాయక్, శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జనగామ మండలంలోని పెంబర్తి, సిద్ధంకి గ్రామాల్లో, లింగాల ఘనపురం మండలంలోని కళ్లెం గ్రామంలో పంట నష్టపోయిన రైతులతో సమావేశమై పంట నష్ట వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామని తెలియజేశారు. ఈ క్రమంలో చిల్పూర్ మండలంలో వరి పంట 1010 ఎకరాల్లో, దేవరుప్పుల మండలంలో వరి పంట 88 ఎకరాల్లో, మామిడి తోట 4 ఎకరాలతో కలిపి మొత్తం 92 ఎకరాల్లో, జనగామ మండలంలో వరి పంట 2291 ఎకరాల్లో, మామిడి తోట 367 ఎకరాలతో కలిపి మొత్తం 2658 ఎకరాల్లో, కొడకండ్ల మండలంలో వరి పంట 74 ఎకరాల్లో, లింగాల ఘనపురం మండలంలో వరి పంట 240 ఎకరాల్లో, మామిడి తోట 125 ఎకరాల్లో, పాలకుర్తి మండలంలో వరి పంట 280 ఎకరాల్లో, తరిగొప్పుల మండలంలో వరి పంట 60 ఎకరాలతో కలిపి వరి పంట 4043 ఎకరాల్లో, అలాగే మామిడి తోటలు 496 ఎకరాల్లో మొత్తం 4539 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లుగా ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. అదే విధంగా రైతుల వారీగా పూర్తి సమగ్ర నివేదికను తయారు చేసి సమర్పించవలసిందిగా వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో ఏడీఏ వసంత, ఏఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రత్యూష, తదితరులు పాల్గొన్నారు.

# మనల్ని గర్వపడేలా చేసిన ఘనత మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ది

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): ప్రపంచంలో మన దేశ రాజ్యాంగాన్ని అద్భుతంగా రచించి మనల్ని గర్వపడేలా చేసిన ఘనత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి వల్లనేనని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ లోని అంబేద్కర్ భవన్ లో హనుమకొండ జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, ట్రైకార్ ఛైర్మెన్ బెల్లయ్య నాయక్, వివిధ సంఘాల నాయకులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జ్యోతిని వెలిగించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బుద్ధం శరణం గచ్ఛామి గీతాన్ని ఆలపించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించిన వ్యక్తి గొప్ప వ్యక్తి అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మన దేశ రాజ్యాంగాన్ని చూసి గర్వపడేలా చేసిన ఘనత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేనని అన్నారు. మనమందరం బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేద్దామన్నారు. అంబేద్కర్ లాంటి మహనీయుల ఆశయాలను ఆచరించినప్పుడే నిజమైన నివాళులు అని పేర్కొన్నారు. దేశానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన సేవలను భవిష్యత్తు తరాలకు అందిద్దామని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి ఎన్నో గొప్ప సేవలను అందించారని తెలిపారు. దేశ ప్రజలందరి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక అంశాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కాని ప్రస్తుతం కొందరు పదేపదే అబద్దాలు చెబుతూ నిజం చేయాలని చూస్తున్నారని అన్నారు. అందుకే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒక మాట చెప్పారని నిజం ఎప్పుడు ప్రజలకు తెలియాలన్నారు. లేకుంటే అబద్దాలు ప్రచారం లో ఉంటాయనే మాట చెప్పారని అన్నారు. అందుకే ప్రజలకు నిజాలను తెలియజేయాలన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ పుట్టినరోజు సందర్భంగా ఒక కొత్త నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. గంజాయి, డ్రగ్స్ తో పిల్లల భవిష్యత్తు నాశనం చేసుకుంటున్న వారి తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు పడుతున్నరనే విషయాన్ని తన దృష్టికి తీసుకువచ్చిన తరుణంలో ఒక నిర్ణయం తీసుకోవాలని అంబేద్కర్ పుట్టినరోజున ఇక్కడి నుంచే ప్రారంభించాలని ఆలోచనతో నిర్ణయం తీసుకుంటున్నట్లు చెప్పారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. అధికారులతో సమావేశమై నెల రోజుల్లో వాటి నిర్మూలనకు చర్యలు చేపడతామన్నారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కఠినంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నా రు. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యేలం, ఎంపీలు, మంత్రులుగా కలిసికట్టుగా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కుల మతాలకతీతంగా గాంధీ కుటుంబం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను కార్యక్రమాలను తీసుకొస్తుందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజాస్వామ్యం అందించిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఓటు అనే గొప్ప ఆయుధాన్ని దేశ ప్రజలకు అందించారని అన్నారు. అందరూ సమానంగా జీవించే హక్కును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. అంబేద్కర్ ప్రబోధించిన చదువు, సమీకరించు, పోరాడు సిద్ధాంతాలు పాటించాలన్నారు. దళితోద్ధారణ కార్యక్రమాలు జరగాలన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన గొప్ప దేశం మనదన్నారు. అంబేద్కర్ భావాలను పుణికిపుచ్చుకోవాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ మాట్లాడుతూ వివిధ సంఘాల నాయకులు సూచించిన అంశాలను జిల్లా కలెక్టర్ కు తెలియజేస్తామన్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా దళిత సంఘాలు, ప్రజా సంఘాలు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను, రాజ్యాంగం ద్వారా అందించిన ఫలాలను, సమాజంలోని నేటి పరిస్థితులను గురించి ప్రసంగించారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్పదనాన్ని వివరిస్తూ ఆలపించిన పాటలు సభికులను ఆకట్టుకున్నాయి. ప్రముఖ వ్యాఖ్యాత సయ్యద్ మగ్దుమ్ చేసిన వ్యాఖ్యానం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ నవీన్ కుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి గంగవరపు వెంకట భాను ప్రసాద్, మహనీయుల ఉత్సవ కమిటీ ఛైర్మన్ రాంచందర్ రావు, వైస్ ఛైర్మన్ సుకుమార్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, చుంచు రాజేందర్, సింగారపు రవి ప్రసాద్, ఈ.వి. శ్రీనివాస్ రావు, వివిధ కుల సంఘాల నాయకులు మంద కుమార్, ఈశ్వర్ సింగ్, కూనమల్ల అనిత, బొర్ర సంపూర్ణ, బండి అశోక్, మంద వీరస్వామి, నమిండ్ల రవీందర్, యాకుబ్ రెడ్డి, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు






ఆత్మకూర్ ఏప్రిల్ 14 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు ఖానాపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఖానాపూర్ గ్రామ అంబేద్కర్ యువజన కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన కమిటీ ఆధ్వర్యంలో సామూహిక సహపంకి భోజన కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు చంద్రన్న గౌడ్,మాజీ కౌన్సిలర్ చెన్నయ్య,కాంగ్రెస్ మండల టౌన్ సెక్రటరీ ఎస్.రవీందర్,పెద్ద గోపాల్ చిన్న గోపాల్, వేణుగోపాల్,పి బాబు,దేవరాజు,లింగన్న, లూథర్ ,శ్రీనివాసులు ,మక్తల్ ఏవైసీ సెక్రెటరీ గడ్డం శ్రీకాంత్, అంబేద్కర్ సంఘ కమిటీ సభ్యులు కిన్నెర మహేందర్, శివన్న, డిఎస్ చంద్రశేఖర్, కే రాజు ,కే మహేష్, టి చెన్నయ్య, జ్ఞాన తేజ్, అంబేద్కర్, నవీన్ ,రవి ,రాజేష్, రేవంత్ ,రాకేష్ ,యూత్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కి ఘన నివాళి

## రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులు అర్పించిన మంత్రి కొండా సురేఖ



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): సమసమాజ స్వాప్నికుడు భారతరత్న డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్బంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని కాశిబుగ్గ జంక్షన్ వద్ద రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ, మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ లతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడతూ సమానత్వానికి శిల్పి,రాజ్యాంగానికి నేత, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆయన ఆలోచనలు, ఉద్యమాలు ఇప్పటికీ మార్గదర్శకమేనని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనల నుంచి ప్రేరణ పొందిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక చారిత్రాత్మక నిర్ణయాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని అన్నారు. పౌరుని నైతికాభివృద్దే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహామేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తిశిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. నేటి తరానికి ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని సాధించుకుందామన్నారు. దళితాభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని మంత్రి పిలుపునిచ్చారు. నగర మేయర్ గుండు సుధారాణిలి మాట్లాడుతూభారతీయ సమాజానికి అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందన్నారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొనియాడారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమన్నారుఅసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని గుర్తుచేశారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ జీవితం మనందరికీ స్ఫూర్తి దాయకమని, నేటి యువత ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ ల కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాలకు చెందిన జిల్లా ఉన్నతాధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి



నడికుడ, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): సోమవారం హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలో డి ఆర్ డి ఏ మరియు ఎస్ ఈ ఆర్ పి పౌర సరఫరాల శాఖ శ్రీ వెంకటేశ్వర గ్రామ సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజలు గిట్టుబాటు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు.రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17 శాతం మాయుచర్ ఉండాలి అని అన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని,రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు.

## ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్

### శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడుఅని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలోని రాజుపేట యందు అంబేద్కర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డా బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహోన్నతుడు బాబాసాహెబ్ అని కొనియాడారు. అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని, చిన్నతనం నుంచి అనేక అవరోధాలను ఎదుర్కొని పట్టుదలతో ఉన్నత విద్యలను అభ్యసించి దేశానికి మార్గదర్శనం చేశారని అన్నారు. దేశ స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలనే లక్ష్యంతో దృఢమైన రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. దేశంలో వివిధ మతాలను వర్గాలను ఏకతాటిపై తీసుకొచ్చే ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల కారణం రాజ్యాంగం అన్నారు. అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని, రాజ్యాంగం మార్చాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి నేడు రాజ్యాంగం కృషి చేస్తుందన్నారు. డా బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. అంబేద్కర్ మనందరి వాడని, సమ సమాజానిర్మానానికి రాజ్యాంగం కృషి చేస్తుందని,ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలనిఅన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఆయన కల్పించిన హక్కుల ద్వారానే నేడు దేశంలో అందరికీ సమన్యాయం పొందేందుకు వీలు పడిందని తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు.

## దళిత పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి : బానోత్ రవి చందర్



ములుగు, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని, వారు రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగానే ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ అన్నారు. సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు (స్థానిక సంస్థల) కలెక్టర్ సంపత్ రావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముందు అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో రవిచందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత పక్షపాతిగా కొనసాగుతున్నారని, అంటరానితనాన్ని రూపుమాపిన మహావ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. కులాలకు మతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని రూపొందించి అన్ని వర్గాల వారికి సమానత్వం ఉండే విధంగా రాజ్యాంగంలో పొందుపరిచారని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారని తెలిపారు. దళితుల కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరువలేమని, దళితుల వెనుకబడుతనాన్ని రూపుమాపేందుకు పట్టుబట్టిన విక్రమార్కుల కృషి చేశారని అన్నారు. జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు (స్థానిక సంస్థల )కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ కార్యక్రమంలో కలెక్టర్ కచ్చితంగా పాల్గొంటారని అనుకున్నప్పటికీ నేడు హైదరాబాద్లో జరిగిన సమావేశానికి హాజరు కావలసి ఉండగా కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని, దళిత సంఘాల నాయకులు చెప్పిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోనున్నట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి త్యాగం ఎన్నటికీ మరువలేమని, నేటి విద్యార్థులు యువత ఆయన గొప్పతనాన్ని తెలుసుకోవాలని సూచించారు.

దేశంలో గొప్ప నాయకుల కృషిని వారి మరణ అనంతరమే విగ్రహాలు ఏర్పాటు చేస్తారని, అంబేద్కర్ బతికుండగానే ఆయన చేసిన సేవలను గుర్తించి 1950లోనే విగ్రహం ఏర్పాటు చేశారని అన్నారు. అంబేద్కర్ ఏర్పాటు చేసుకున్న లైబ్రరీలో 50 వేల పుస్తకాలను పొందుపరచుకొని వాటిని పఠనం చేశారని, వీధిలైట్ల మధ్య విద్యాభ్యాసం చేసి గొప్ప వ్యక్తిగా ఎదిగారని కొనియాడారు.

తక్కువ సమయంలోనే ఉన్నత చదువు చదివి లండన్ ఎకనామిక్ పట్టాను పొందారని, విద్య నేర్చుకోవడం ద్వారానే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. చదువు నేర్చుకోవడంలో విద్యార్థులు నిర్లక్ష్యం వాయించవద్దని, విద్యతోనే తలరాతలు మారుతాయి అని అన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా గ్రంధాల చైర్మన్ బానోతు రవి చందర్, జిల్లా అదనపు ( స్థానిక సంస్థల ) కలెక్టర్ ఏం సంపత్ రావు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి లక్ష్మణ్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, దళిత సంఘ నాయకులు, ప్రజా సంఘ నాయకులతో కలిసి పూలమాల వేశారు. బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులముల వెల్ఫేర్ అధికారి ఎస్ లక్ష్మణ్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి , డి సి ఓ సర్దార్ సింగ్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, కలెక్టరేట్ కార్యాలయ ఏవో రాజ్ కుమార్, జేఏసీ అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ సభ్యులు జన్ను రవి, చంచు రవి, మహేష్ నాయక్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నక్క బిక్షపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇరుగుపైడి, నెమలి నరసయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బిరి సతీష్,మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సాగర్, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ప్రధాన కార్యదర్శి నూనె రాములు, తెలంగాణ నిరుపేదల సంక్షేమ సొసైటీ నాయకులు కొట్టేపాక ప్రభాకర్, మేడిపల్లి శ్యాము ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మ కంతి రమేష్ వర్మ, చిందు హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గద్దం వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు హైమద్ పాషా, సిపిఐ నాయకులు జంపాల రవీందర్, సారంగపాణి రజక హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, బీసీ అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి,అంబేద్కర్ వాదులు వివిధ తదితరులు పాల్గొన్నారు.

## వేలాదిగా తరలివెళ్దాం.. రజతోత్సవ సభను జయప్రదం చేద్దాం

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



గీసుగొండ, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): ఈ నెల 27 తేదీన హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు పరకాల నియోజకవర్గం నుండి వేలాదిగా పార్టీ శ్రేణులు తరలి రావాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ జిల్లా గీసుగొండ మండలంలోని పి.డి.ఆర్. గార్డెన్స్ లో సంగెం,గీసుగొండ మండలాల మరియు %+జెవీజ% పరిధిలోని 15,16,17 డివిజన్ల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ముందుగా డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం రజతోత్సవ మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరించి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మోసపూరిత మాటలు నమ్మి మోసపోయామని ప్రజలు గ్రహించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది.నేడు ఎందుకు కాంగ్రెస్ కు ఓటువేశామా అని ప్రజలు బాధపడుతున్నారు.గ్రామాలలో మంత్రులు, ఎమ్మెల్యేలు తిరిగే పరిస్థితి లేదు, ప్రజలు ఆరోగ్యారంటీలు ఎవని అడిగితే సమాధానం చెప్పలేక పారిపోతున్నారు.సంవత్సర కాలంలోనే ప్రజల్లో వ్యతికత మూటకట్టుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం.ఓడిపోతామనే భయంతో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించడంలేదు. కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపైన ఉంది. కానీ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గారి నాయకత్వంలో ఏనాడు ఇలాంటి పరిస్థితి లేదు. దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు అమలుచేసి పారదర్శకంగా ప్రజలకు చేరవేసిన ఘనత కేసీఆర్ ది. కనుమరుగవుతున్న కులవృత్తులను ప్రోత్సహించి ఆర్థిక అభివృద్ధికి దోహదపడ్డారు.నాడు రైతన్నకు అండగా కేసీఆర్ నిలిస్తే నేడు రేవంత్ రెడ్డి రైతు వేసిన పంటకు నీళ్ళిస్తలేరు.. కుట్రపూరితంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేసిండ్లు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి పొలాలకు గోదారి నీళ్ళిచ్చి,మిషన్ కాకతీయతో చెరువులు నింపి,మిషన్ భగీరథతో ఇంటింటికి నల్లా నీళ్లిచ్చిన అపరభగీరథుడు కేసీఆర్. దేశానికే తలమానికంగా నిలిచేలా కేసీఆర్, కేటీఆర్ ల సహకారంతో కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమను నియోజకవర్గంలో స్థాపించుకున్నాం. కానీ నేడు అందులో కంపెనీల స్థాపన నుండి పనిచేస్తున్న వారిని తొలగించి కాంగ్రెస్ కార్యకర్తలకు పెడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కొంతకాలం ఓపిగ్గా ఉండాలి. రానున్నది బిఆర్ఎస్ పార్టీ రోజులే అన్నారు. ఈ నెల 27 తేదీన హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు ప్రతి గ్రామంలో పండుగల జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి నియోజకవర్గం నుండి వేలాదిగా తరలి వెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సభకు వచ్చే పార్టీ శ్రేణులకు ఎ%శీ%దతపాన్ని దృష్టిలో ఉంచుకొని మజ్జిగ, వాటర్ బాటిల్స్ అందేలా ఏర్పాట్లు చేయడం జరిగింది. ఇంతకాలం పార్టీలో పదవులు అనుభవించి పార్టీకి మోసంచేసి పార్టీలు మారినవారిని ఎట్టిపరిస్థితుల్లో తిరిగి తీసుకునేది లేదన్నారు. కేసీఆర్ హాజరయ్యే రజతోత్సవ సభతో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభం కానున్నదని అన్నారు. అసలు కేసీఆర్ తెలంగాణ తెకపోతే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేటోడా అని అడుగుతున్న. కేసీఆర్ పేరు తీయకుండా పొద్దుగడవది రేవంత్ రెడ్డికి.ప్రజలు మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు.వచ్చేది మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్త చేశారు. ఈ కార్యక్రమంలో సంగెం,గీసుగొండ మండలాల %+జెవీజ% 15,16,17 డివిజన్ల మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్పొరేటర్లు, సొసైటీ, మార్కెట్ చైర్మలు, కమిటీ సభ్యులు, మండల, గ్రామ పార్టీ మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పరకాల ఎమ్మెల్యే



పరకాల, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా పరకాల మున్సిపల్ పరిధిలోని 7వ వార్డ్ మాజీ కౌన్సిలర్ పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్ తండ్రి కీ.శే.నల్లెల్ల ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారిని సోమవారం పరామర్శించి తన సానుభూతి తెలియపరచిన పరకాల శాసన సభ్యులు ప్రకాష్ రెడ్డి ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ సోదా రామకృష్ణ,పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బుర్ర రాజమౌళి గౌడ్, పరకాల సమన్వయ కమిటీ సభ్యులు బండారి కృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, మైనార్టీ మాజీ అధ్యక్షులు ఎండి ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్షతపై పోరాడటమే అంబేద్కర్ కి నిజమైన నివాళి :డివైఎఫ్ఐ



హనుమకొండ, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): సమాజంలో ఉన్న కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటమే అంబేద్కర్ ఇచ్చే నిజమైన నివాళి అనీ, నేటి విద్యార్దులు, యువత అంబేద్కర్ స్ఫూర్తితో సమస్యలపై పోరాడాలని డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి డి. తిరుపతి పిలుపునిచ్చారు. అంబేద్కర్ 134వ, జయంతి సందర్భంగా హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహానికి డివైఎఫ్ఐ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. నాడు అంబేద్కర్ సమాజంలో కుల వ్యవస్థ పోవాలని,కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారని,రాజ్యాంగ పరిషత్ చైర్మెన్ గా ఉండి రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయుడు అంబేద్కర్, కానీ నేటికీ సమాజంలో ఆ కుల వివక్షత తీవ్రంగా ఉందని,నేడు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెంచి పోషిస్తుందని విమర్శించారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్థానంలో నాడు అంబేద్కర్ కాల్చివేసిన మను స్మృతులను,మనుధర్మ శాస్త్ర నీ తీసుకొచ్చి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారనీ,దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాకే దళితులపై, అణగారిన వర్గాలపై దాడులు పెరిగిపోయాయని, బిజెపి నాయకులకు అంబేద్కర్ గురుంచి మాట్లాడే అర్హత లేదని అన్నారు. నేడు దేశంలో కులం,మతం పేరుతో రెచ్చగొట్టి మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా అంబేద్కర్ స్ఫూర్తితో నేటి విద్యార్దులు, యువత భారత రాజ్యాంగ రక్షణ కోసం ఉద్యమించాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, ఉపాధ్యక్షులు మంద సుచందర్, సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి పాల్గొన్నారు

## గురు శిష్యుల కలయిక



దేవరకద్ర ప్రతినిధి,ఏప్రిల్14(తీన్మార్ న్యూస్) : వనపర్తి జిల్లా మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నందు1995 - 2005 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం సందర్బంగా చాలా రోజుల తర్వాత ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకొని ఉపాధ్యాయులతో ముచ్చటించుకున్నారు.తదనంతరం అందరూ కలిసి బోజనంచేసి ఉపాధ్యాయులు పూల మాలలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గణేష్, బాల్ రెడ్డి, ఖలీద్, వసీమ్, వరలక్ష్మి, కొండన్న,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదవాడి గొంతుక భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**హక్కుల కోసం పోరాడి సాధించిన మహోన్నతమైన వ్యక్తి**

**ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్**





మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి ఉదయం కోర్టు సెంటర్లో ఉన్న బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూలు కులాలు, ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, విశిష్ట అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని రచించి అందించిన గొప్ప వ్యక్తి మానవతావాది పేదవాడి గొంతుక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు. ఆయన రచనల ద్వారా భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో భారత దేశ చరిత్రలో పెను విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిన అంబేద్కర్ అందరివారు అని అన్నారు. విశిష్ట అతిథి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం ద్వారా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ దామాషా ప్రకారం వారి వారికి రిజర్వేషన్లను కేటాయించడం జరిగిందని అన్నారు. తద్వారా ఎవరికి అన్యాయం జరగకుండా ఉంటుందని తెలిపారు. గతంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దేశ రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేశాయని తెలిపారు. బహుజనులు అందరూ సమిష్టిగా ఉండి విద్య ఉపాధి వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం నిధులు స్థలం కేటాయించాలని సూచించారు,

అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న భాగ్యశ్రీ, రాజేశ్వరి, స్వాతి, జ్యోతి దంపతులకు 2 లక్షల 50 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి, గద్దె రామనరసయ్య, మెరుగు రవీందర్ గౌడ్ బృందాలు బహుజన, అంబేద్కర్పై పాటలు పాడారు, బి .ఆర్ అంబేద్కర్ బర్త్ డే కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, ఎస్ డబ్ల్యు ఓ శివ భాస్కర్, డీఎస్పీ తిరుపతిరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, కామా సంజీవరావు, పిల్లి సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పరికి పండ్ల అశోక్, గుగ్గిళ్ళ పిరయ్య, కొండ్ర ఎల్లయ్య, తప్పెట్ల వీరన్న, సామేలు, దుడ్డేల రామ్మూర్తి, ఇనుగుర్తి సుధాకర్, పొన్నాల యుగేందర్, రామకృష్ణ, మంద శశి, బొడ్డు పెల్లి ఉపేందర్, మందుల రఘు, పడిశాల వెంకన్న, చిరంజీవి, పట్ల మధు, సోమారపు వీరస్వామి, ఆంగోతు చందూలాల్, బోడ లక్ష్మణ్ నాయక్, రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, బానోతు హుస్సేన్ నాయక్, నాసర్, భీమా నాయక్, చిత్తాల సోమన్న, విజయలక్ష్మి, మీసాల సురేష్, చిట్టి మల్ల మహేష్, సురేష్, డాక్టర్ వివేక్, సిహెచ్ రాధా, పులి శ్రీను, మందుల మహేందర్, మునిగంటి వెంకన్న, కుర్ర మహేష్, యశోద భాస్కర్, మదన్ గోపాల్ లోయ, జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిసి పొలిటికల్ జెఏసి శ్రీరంగాపూర్ మండల కమిటీ ఎన్నిక

**మండల అధ్యక్షునిగా ధర్మేంద్ర సాగర్**

**గౌరవ అధ్యక్షునిగా నాగరాజు యాదవ్**

**ప్రధాన కార్యదర్శిగా అస్కని రమేష్**





శ్రీరంగపూర్, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): బీసీ పొలిటికల్ జెఏసి వనపర్తి జిల్లా శ్రీరంగపూర్ మండల నూతన అధ్యక్షుడిగా ధర్మేంద్ర సాగర్ ఎన్నికయ్యారు. బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆదేశాల మేరకు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని సాగర కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇంతకు ముందు అధ్యక్షుడిగా పనిచేసిన గౌనికాడి నాగరాజు యాదవ్ ని మండల గౌరవ అధ్యక్షునిగా, అస్కని రమేష్ గారిని మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన ధర్మేంద్ర సాగర్, అస్కని రమేష్ మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతామన్నారు. త్వరలో మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి రాబోవు పంచాయతీ మరియు స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని వారు తెలిపారు. డా. బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నూతన అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, రామన్ గౌడ్, గుంటి రవి సాగర్, కురుమూర్తి, రాజేష్, రవి నాయుడు, ప్రవీణ్ గౌడ్, సుమన్, బీసన్న, రమేష్ గౌడ్ వెంకటేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం

**మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): అంబేద్కర్ స్ఫూర్తి ని కొనసాగిద్దామని, అంబేద్కర్ ఆశయాలను సాధిద్దామని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. అణగారిన వర్గాలకు అండగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. అంబేద్కర్ జయంతి వర్ధంతులను నిర్వహించడంతోపాటు వారి ఖ్యాతిని తెలిసేలా వారోత్సవాలు మాస ఉత్సవాలు వార్షికోత్సవాలు నిర్వహించుకోవాలని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు కారకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు కారకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. సాధారణంగా అంబేద్కర్ పేరును గ్రామానికి వీధికో ఏర్పాటు చేసుకుంటారని, కానీ కెసిఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం సచివాలయాన్ని, 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అంబేద్కర్ వారసులుగా ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్దాం అని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయుడు అంబేద్కర్, ఆయన స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## భావితరాలకు స్ఫూర్తి స్ఫూర్తిదాయకం అంబేద్కర్ జీవితం

**రావుల గిరిధర్ ఎస్పీ వనపర్తి**







పెద్దమందడి.ఏప్రిల్ 14 తీన్మార్ న్యూస్ : పెద్దమందడి మండల కేంద్రం నందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హాజరయ్యారు. భావితరాలకు డా. అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయమని, సోమవారం పెద్దమందడి మండలంలో రైజింగ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తను కార్యక్రమంలో, జిల్లా ఎస్పీ.ముఖ్యఅతిథిగా హాజరై, ఏర్పాటు చేసిన సభలో వారు ప్రసంగిస్తూ, డా.బి ఆర్,అంబేద్కర్ జయంతి సందర్భంగా, అక్కడే ఏర్పాటుచేసిన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. కటిక పేదరికంలో జన్మించి ఎంతో శ్రమతో ఆయన చదివిన విజ్ఞానాన్ని ప్రపంచ దేశాలకు నేడు గొప్ప వరం గా మారాయని ఆయన గురించి ఎంత చెప్పినా కూడ తక్కువే అని ఆయనను ఆదర్శంగా నేటి యువత చేపట్టాలని కోరుతూ బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించి భారతదేశానికి ప్రజాస్వామ్యం యొక్క గొప్పతనాన్ని చాటిన మహోన్నత దేశ నాయకుడన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా ఓటు హక్కు గొప్పతనం, ప్రజలే పాలకులను ఎన్నుకునే విధంగా రాజ్యాంగం రూపొందించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. అంబేద్కర్ అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి.దళితుల సామాజిక రాజకీయ హక్కులు,భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారు. చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్పీ. టి ఎస్ జీవీబీ బ్యాంకు దగ్గర ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి ఎస్పీ నిర్వాహకులను ప్రశంసించారు. ఎండలు మండిపోతున్నాయని, రానున్న మార్చి, ఏప్రిల్, మే నెలలో తీవ్ర స్థాయిలో ఎండలు ముదిరే అవకాశం ఉన్నందున, ముందు జాగ్రత్త చర్యలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అన్నారు. అదేవిధంగా యూత్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను ఎస్పీ ప్రారంభించారు, రక్తదానం చేయడంవల్ల , ఆపదలో ఉన్న మరో ప్రాణానికి ప్రాణం పోసిన నిలువెత్తు డాక్టర్ అవుతామని ఎస్పీ కొనియాడారు. యువత డ్రగ్స్ వైపు ఎట్టి పరిస్థితుల్లో వెళ్ళవద్దని. డ్రగ్స్ బానిస బానిస కాకండి, జీవితాంతం శిక్ష అనుభవించకండి అంటూ యువత సన్మార్గంలో నడవాలని ఎస్పీ పిలుపులిచ్చారు. ఈ కార్యక్రమంలో , జిల్లా సూపర్ ఇండెట్ ఆఫ్ పోలీస్ రావుల గిరిధర్,(ఎస్ పి ), వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి, వనపర్తి లీగల్ సెల్ ఉత్తరయ్య, రెడ్ క్రాస్ సొసైటీ అహ్మద్, బత్తుల చెన్నకేశవ, డాక్టర్ యశస్విని, స్థానిక ఎస్సై.శివకుమార్, కె. వెంకటరామిరెడ్డి, సేనపతి, కురుమన్న, ముప్పూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ లాంటి ఆదర్శవంతమైన జీవితాన్ని అలవాటు చేసుకోవాలి

**ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి రామచంద్రరావు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): దేశ వ్యవస్థలన్నీ అంబేద్కర్ గారు రాసినటువంటి రాజ్యాంగానికి లోబడి పనిచేస్తాయని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రరావు అన్నారు. మహనీయులు అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికర సంస్థ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద్భంగా జడ్జి మాట్లాడుతూ మహనీయులు అంబేద్కర్ యొక్క స్ఫూర్థిని ప్రతిఒక్కరు. అందిపుచ్చుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, కార్యదర్శి వి. శ్రావణ్ రావు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీమతి కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీమతి జి. ప్రియాంక. స్పెషల్ పి. పి ఎన్. విష్ణువర్ధన్ రావు, మంగలపల్లి రాజ్ కుమార్, ఇందారపు శివ కుమార్, సంగెం రవీందర్, కనపర్తి కవిత, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 4వ బెటాలియన్లో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



మామునూరు, ఏప్రిల్ 14 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా మామునూరు నాలుగో బెటాలియన్ ఆవరణలో డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమాండెంట్ బెటాలియన్లో డా. బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి కమాండెంట్ మాట్లాడుతూ డా. భీమ్ రావు అంబేద్కర్ భారతదేశ చరిత్రలో అత్యంత ప్రభావంతమైన వ్యక్తులలో ఒకరని, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర వహించారని, వెనుకబడి, బలహీన వర్గాలకు సమన్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప రాజ్యాంగ నిర్మాత, అలాగే రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా స్థాపన కొరకు విశేష కృషి చేసిన గొప్ప ఆర్థికవేత్త అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారసత్వాన్ని మనం ప్రతిబింబించేలా మనం ఆయన సాధించిన విజయాలను గౌరవించడమే కాకుండా వారు నడిచిన బాటలో కుల మత లింగ బేధాలు లేకుండా ప్రతి వ్యక్తిని గౌరవంగా చూసే సమాజాన్ని నిర్మించడం కోసం మనమందరం కృషి చేద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్స్ కృష్ణ ప్రసాద్,శ్రీనివాస్ రావు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్, పురుషోత్తం రెడ్డి,వెంకటేశ్వర్లు ,రాజ్ కుమార్, అశోక్, కృష్ణ మరియు అధికారులు మరియు బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.


## సన్నబియ్యంతో ఊరంతా పండగ

**వచ్చిన బియ్యంతో వండి వార్చిన ఇల్లాలు**

**అందరికీ కడుపారా భోజనం పెట్టిన లక్ష్మి**

**సిద్దిపేట జిల్లా ఘటనపై సిఎం ఆనందం**

**ఇల్లాలు లక్ష్మిని అభినందిస్తూ ట్వీట్**



**హైదరాబాద్, ఏప్రిల్ 14:** ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతో సంతోషంలో ఓ ఇల్లాలు తన చుట్టుపక్కల వారికి బంతి భోజనం పెట్టి ఆనందాన్ని ప్రకటించింది. ఇది కాస్తా సిఎం రేవంత్ దృష్టిలో పడడంతో ఆయన ఆ ఇల్లాలును అబినందించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది కాంగ్రెస్ సర్కార్. రేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కూడా కాంగ్రెస్ హామీ అమల్లోకి వచ్చింది. ఇచ్చిన హామీ మేరకు ఉగాది కానుకగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదలుపెట్టారు. ఇప్పటి వరకు రేషన్ కార్డుదారులకు వస్తున్న దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యాన్ని పేదలకు పంపిణీ చేస్తోంది. ప్రతీ రేషన్‌కార్డుదారునికి ఆరు కిలోల చెప్పున్న సన్న బియ్యాన్ని ఇస్తున్నారు. రేషన్ షాపుల్లో సన్నబియ్యం రావడంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల భద్రాచలంలో సిఎం ఓ పేద ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం రుచి చూశారు. తాజాగా సిద్ధిపేట జిల్లాకు చెందిన ఓ మహిళకు కూడా రేషన్‌కార్డు ద్వారా సన్న బియ్యం వచ్చింది. దీంతో ఎంతో ఆనందం వ్యక్తం చేసిన ఆ మహిళ.. తన ఆనందాన్ని నలుగురితో పంచుకోవాలని అనుకుంది. అనుకున్నదే తడవుగా తన చుట్టుపక్కల వారికి బంతిభోజనం పెట్టింది. సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళకు రేషన్‌కార్డు ద్వారా 24 కిలోల సన్నబియ్యం వచ్చింది. ఇన్ని రోజులుగా దొడ్డు బియ్యం వస్తుండగా.. ఇప్పుడు సన్న బియ్యం రావడం పట్ల ఆనందం వ్యక్తం చేసింది. అంతటితో ఆగకుండా తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఊరందిరినీ పిలిచి సహపంక్తి భోజనం పెట్టింది. దీంతో ఆ ఊరి ప్రజలు కూడా సన్న బియ్యంతో వండిన భోజనాన్ని కడుపారా తిన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు చేరింది. దీంతో లక్ష్మిని సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ తెలియజేశారు. 'సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట గ్రామానికి చెందిన కూతురి లక్ష్మికి నా ప్రత్యేక అభినందనలు. తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఆమె ఊరందరికి సహపంక్తి భోజనం పెట్టి, ఈ పథకం పేదల జీవితాల్లో ఎంతటి ఆనందాన్ని నింపిందో చెప్పే ప్రయత్నం చేసింది. సన్నబియ్యం లబ్ధిదారులే మా ప్రభుత్వ బ్రాండ్ అంబాసిడర్లు' అంటూ సీఎం రేవంత్ ట్వీట్ చేశారు. అంతేకాకుండా లక్ష్మి చేసిన పనికి నెటిజన్లు కూడా ఆమెను అభినందిస్తున్నారు.

# చెన్నై గెలిచింది..

## లఖ్‌నవూపై విజయం





వరుస పరాజయాలతో సతమవుతున్న చెన్నై సూపర్ కింగ్స్ ఎట్టకేలకు ఓ విజయం సాధించింది. ప్లే ఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. చెన్నై కెప్టెన్ ధోనీ (26 నాటౌట్), శివమ్ దూబె (43 నాటౌట్) కీలక పరుగులు చేసి చెన్నైకు విజయాన్ని అందించారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న లఖ్‌నవూ జోరుకు చెన్నై బ్రేకులు వేసింది. లఖ్‌నవూలోని ఏకనా స్టేడియంలో ఈ రోజు (ఏప్రిల్ 14) లఖ్‌నవూ, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో లఖ్‌నవూపై చెన్నై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది.

టాస్ గెలిచిన చెన్నై కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ బౌలింగ్ ఎంచుకున్నాడు. వ్యూహం ప్రకారం బౌలింగ్ చేసిన చెన్నై బౌలర్లు లఖ్‌నవూ హార్డ్ హిట్టర్లను కట్టడి చేశారు. బౌలింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై చెన్నై బౌలర్లు లైన్ అండ్ లెంగ్త్‌కు కట్టుబడి బౌలింగ్ చేశారు. దీంతో లఖ్‌నవూ బ్యాటర్లు పరుగులు చేయడానికి ఇబ్బంది పడ్డారు. అయితే పంత్ (63) అర్ధశతకం సాధించి జట్టుకు ఫైటింగ్ స్కోరు అందించాడు. మిచెల్ మార్ష్ (30) మరోసారి తన ఫామ్‌ను కొనసాగించాడు. ఆయుష్ బదోనీ (22), అబ్దుల్ సమద్ (20) కీలక పరుగులు చేశారు. దీంతో లఖ్‌నవూ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 166 పరుగులు చేసింది. నూర్ అహ్మద్, ఖలీల్ అహ్మద్ ఒక్కో వికెట్ తీశారు. అనంతరం 167 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నైకు అదిరిపోయే ఆరంభం లభించింది. రచిన్ రవీంద్ర (37), రషీద్ (27) తొలి వికెట్‌కు 50 పరుగులకు పైగా జోడించారు. అయితే ఓపెనర్లు ఇద్దరూ అవుటైన తర్వాత చెన్నై గెలుపుపై అనుమానాలు మొదలయ్యాయి. రాహుల్, రవీంద్ర జడేజా, విజయ్ శంకర్ సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగారు. అయితే శివమ్ దూబే (43), ఎంఎస్ ధోనీ (26) సమయోచితంగా ఆడుతూ చెన్నైను విజయ తీరాలకు చేర్చారు. లఖ్‌నవూ బౌలర్లలో రవి బిష్ణోయ్ రెండు వికెట్లు తీశాడు. మార్‌క్రమ్, దిగ్వేష్, ఆవేష్ ఖాన్ ఒక్కో వికెట్ తీశారు.



## ఐపీఎల్ కెప్టెన్స్‌కు బీసీసీఐ షాక్..

### ఏకంగా ఆరుగురికి పెనాల్టీ

ఐపీఎల్-2025 మొదలై చూస్తుండగానే మూడు వారాలు పూర్తయ్యాయి. ఈ వీక్‌లో ఒకదాన్ని మించి మరో మ్యాచ్ థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియెన్స్ ఇస్తోంది. చాలా వరకు మ్యాచులు లాస్ట్ ఓవర్స్ దాకా వెళ్తుండటంతో ఆడియెన్స్‌లో ఎగ్జయిట్‌మెంట్ మరింత పెరిగింది. అయితే అంతా బాగానే ఉన్నా క్యాష్ రిచ్ లీగ్‌లోని టీమ్స్ కెప్టెన్స్‌తో భారత క్రికెట్ బోర్డు వ్యవహరిస్తున్న తీరు చర్చనీయాంశంగా మారింది. వరుసగా ఒకరి తర్వాత ఒకరి మీద కొరడా ఝుళిపిస్తోంది బీసీసీఐ. మరి.. బోర్డు ఎందుకిలా చేస్తోంది.. కెప్టెన్స్ చేసిన తప్పేంటి.. అనేది ఇప్పుడు చూద్దాం..

**ఆ లిస్ట్‌లోకి అక్షర్..**

ఢిల్లీ క్యాపిటల్స్ సారథి అక్షర్ పటేల్‌కు షాక్ ఇచ్చింది బీసీసీఐ. ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌లో ఓవర్లు నిర్దిష్ట సమయంలోగా పూర్తి చేయకపోవడంతో అతడికి రూ. 12 లక్షలు ఫైన్ వేసింది బోర్డు. ఈ సీజన్‌లో స్లో ఓవర్ రేట్ కింద సారథులు జరిమానా ఎదుర్కోవడం కామన్ అయిపోయింది. ఇప్పటికే సంజూ శాంసన్-రియాన్ పరాగ్ (రాజస్థాన్ రాయల్స్), రిషబ్ పంత్ (లక్నో సూపర్ జెయింట్స్), రజత్ పాటిదార్ (రాయల్ చాలెంజర్స్ బెంగళూరు), హార్దిక్ పాండ్యా (ముంబై ఇండియన్స్) ఈ లిస్ట్‌లో ఉన్నారు. నిన్నటి మ్యాచ్‌తో అక్షర్ కూడా ఈ జాబితాలో చేరాడు.

**ఎందుకిలా..**

సాధారణంగా ప్రతి ఐపీఎల్ సీజన్‌లో కొన్ని మ్యాచుల్లో ఇలా స్లో ఓవర్ రేట్స్ నమోదవుతుంటాయి. దీని కింద ఆయా జట్ల కెప్టెన్స్‌కు జరిమానా విధిస్తుంటారు. అయితే ఈసారి లీగ్ ఇంకా సగం కూడా పూర్తవక ముందే ఏకంగా ఆరుగురు సారథులకు ఫైన్ వేయడంతో ఇది హాట్ టాపిక్‌గా మారింది. కాగా, నిన్న ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 12 పరుగుల తక్కువ మార్జిన్‌తో ఓటమిపాలైంది. అసలే టీమ్ పరాభవం పాలవడంతో నిరాశలో ఉన్న అక్షర్ పటేల్‌కు స్లో ఓవర్ రేట్ కింద ఫైన్ వేయడం మింగుడు పడని విషయమేనని చెప్పాలి.

## రిటైర్మెంట్ ముచ్చటే లేదు..

### అప్పటిదాకా ఆడుతూనే ఉండాలి



క్రికెటర్ల రిటైర్మెంట్‌పై ఎప్పుడూ ఏవో ఒక ఊహాగానాలు వినిపిస్తూనే ఉంటాయి. మరీ ముఖ్యంగా స్టార్ ప్లేయర్లు ఎప్పటివరకు ఆడతారనే దానిపై తరచూ డిస్కషన్స్ జరుగుతూనే ఉంటాయి. టీమిండియా టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, సారథి రోహిత్ శర్మ కెరీర్‌పై కూడా ఇలాంటి చర్చలు చాన్నాళ్లుగా జరుగుతున్నాయి. ఇప్పటికే వీళ్లిద్దరూ టీ20లకు గుడ్‌బై చెప్పేశారు. వన్డేలు, టెస్టుల్లోనే కొనసాగుతున్నారు. అయినా రిటైర్మెంట్ రూమర్స్ తగ్గడం లేదు. దీనిపై యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ స్పందించాడు. అప్పటివరకు వాళ్లు ఆడుతూనే ఉంటారన్నాడు.

**అప్పటివరకు ఆగొద్దు**

కోహ్లీ-రోహిత్‌లో మరింత క్రికెట్ మిగిలి ఉందన్నాడు గేల్. వాళ్ల ఏజ్ కూడా తక్కువేనన్నాడు. రిటైర్మెంట్ తీసుకోమంటూ వాళ్లపై ఒత్తిడి పెంచడం సరికాదన్నాడు వెస్టిండీస్ గ్రేట్. ఇలాంటి గొప్ప ఆటగాళ్లు గేమ్‌లో కొనసాగడం చాలా అవసరమని స్పష్టం చేశాడు గిల్. ఇంటర్నేషనల్ క్రికెట్‌కు ఇలాంటి ప్లేయర్లు అందించే సేవలు ఎంతో ముఖ్యమని తెలిపాడు. వాళ్ల తర్వాత కూడా క్రికెట్‌ను ముందుకు తీసుకెళ్లే ఆటగాళ్లు వస్తారని.. కానీ సాధ్యమైనంత ఎక్కువ కాలం కోహ్లీ-రోహిత్ ఆడుతూనే ఉండాలని కోరాడు.

**ఆ నాక్‌కు మతిపోయింది**

గతంలో ఆర్సీబీకి ఆడిన గేల్.. ఈ ఐపీఎల్ సీజన్ గురించి కూడా రియాక్ట్ అయ్యాడు. ఈ ఎడిషన్‌లో బెంగళూరు జట్టుగా నిలకడగా ఆడటం, వరుస విజయాలు సాధించడంపై హర్షం వ్యక్తం చేశాడు. చెన్నై సూపర్ కింగ్స్‌ను వాళ్ల సొంతగడ్డ మీద ఓడించడం సూపర్ అన్నాడు గేల్. కొత్త కెప్టెన్ రజత్ పాటిదార్ ఆర్సీబీని అద్భుతంగా నడిపిస్తున్నాడని, అతడు ఇదే రీతిలో జట్టును మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆశిస్తున్నానని చెప్పుకొచ్చాడు విండీస్ లెజెండ్. 141 పరుగుల విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన సన్‌రైజర్స్ ఓపెనర్ అభిషేక్ శర్మనూ ప్రశంసల్లో ముంచెత్తాడు గేల్. అతడి నాక్ మైండ్‌బ్లోయింగ్ అని మెచ్చుకున్నాడు.

## ఒక్క మాటతో రిజల్ట్ తారుమారు..

### ఇందుకే రోహిత్ గ్రేట్ అనేది



క్రికెట్‌లో ఆటగాళ్లందరి కంటే కూడా కెప్టెన్ ఎక్కువ అలర్ట్‌గా ఉండాలి. మ్యాచ్‌ను నిశితంగా పరిశీలిస్తూ సరైన సమయానికి సరైన నిర్ణయాలు తీసుకుంటూ టీమ్‌ను పోటీలో ఉంచాలి. మ్యాచ్ చేజారే ప్రమాదం ఏర్పడితే.. అప్పటికప్పుడు కొత్త వ్యూహాలు పన్నాలి. అయితే సారథి ఒక్కడితోనే అంతా అయిపోదు. అతడికి సీనియర్ ఆటగాళ్లు కూడా సాయం అందించాలి. స్ట్రాటజీ ప్లానింగ్‌లో హెల్ప్ చేయాలి. అప్పుడే టీమ్ విజయపథంలో దూసుకెళ్తుంది. ఐపీఎల్-2025లో భాగంగా ముంబై ఇండియన్స్-ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్‌లో ఇది మరోమారు ప్రూవ్ అయింది. ఎంఐ కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు మాజీ సారథి రోహిత్ శర్మ ఇచ్చిన ఒక సలహా మ్యాచ్ స్వరూపాన్నే మార్చేసింది. మరి.. ఆ సజెషన్ ఏంటో ఇప్పుడు చూద్దాం..

**రిస్క్ చేసి మరీ..**

ముంబై వర్సెస్ డీసీ మ్యాచ్. తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ.. ఓవర్లన్నీ ఆడి 205 పరుగుల భారీ స్కోరు చేసింది. ఆ తర్వాత చేజింగ్ స్టార్ట్ చేసిన డీసీ.. 10 ఓవర్లకు 2 వికెట్ల నష్టానికి 119 పరుగులతో పటిష్టంగా ఉంది. విజయానికి ఇంకో 60 బంతుల్లో 86 పరుగులు కావాలి. రిక్వైర్డ్ రన్‌రేట్ పెద్దగా లేకపోవడం, చేతిలో 8 వికెట్లు ఉండటం, కరుణ్ నాయర్ (40 బంతుల్లో 89) రెచ్చిపోయి ఆడుతుండటంతో ఢిల్లీ గెలుపు ఖాయం అని అంతా అనుకున్నారు. కానీ మూడు ఓవర్లలో ఆట మొత్తం మారిపోయింది. దీనికి క్రెడిట్ రోహిత్‌కు ఇవ్వాలి. తేమ కారణంగా 11వ ఓవర్‌లో కొత్త బంతిని తీసుకుంది ముంబై. దీంతో స్పిన్నర్లను రంగంలోకి దించాలని కెప్టెన్ హార్దిక్‌కు సూచించాడు హిట్‌మ్యాన్. రన్స్ లీక్ అయ్యే రిస్క్ ఉన్నా ఫర్వాలేదని అతడికి ధీమా ఇచ్చాడు.

**సంతోషం పట్టలేక..**

రోహిత్ మాటలు విన్న పాండ్యా శాంట్నర్, కర్ణ్ శర్మను బౌలింగ్‌కు దింపాడు. దీంతో అప్పటివరకు జెట్‌స్పీడ్‌లో దూసుకెళ్తున్న డీసీకి ఒక్కసారిగా బ్రేకులు పడ్డాయి. నాయర్‌తో పాటు అభిషేక్ పోరెల్, ట్రిస్టన్ స్టబ్స్, కేఎల్ రాహుల్, విప్రజ్ నిగమ్‌లు 36 బంతుల వ్యవధిలో ఔట్ అయ్యారు. తక్కువ గ్యాప్‌లో 5 వికెట్లు పడటంతో ఢిల్లీ కోలుకోలేకపోయింది. క్లోజ్ మ్యాచ్‌లో 12 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. రోహిత్ సలహా వర్కౌట్ అవడం, శాంట్నర్-కర్ణ్ శర్మ కలసి 5 వికెట్లు పడగొట్టడం, పోయిందనుకున్న మ్యాచ్‌లో నెగ్గడంతో పాండ్యా సంతోషం పట్టలేకపోయాడు. డగౌట్‌లో కూర్చున్న రోహిత్‌కు ఫ్లయింగ్ కిస్‌లు ఇచ్చాడు. దీంతో హిట్‌మ్యాన్ నవ్వుల్లో మునిగిపోయాడు. భలే ఆడారంటూ చప్పట్లతో అభినందించాడు. ఇది చూసిన నెటిజన్స్.. రోహిత్ స్కెచ్ వేస్తే ఇట్లుంటదని, ఒక్క మాటతో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడంటూ ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు.



## డేంజరస్ పేసర్ వచ్చేస్తున్నాడు..

### ఆ జట్టును ఆపతరమా..!

ఐపీఎల్ 18వ సీజన్‌లో అభిమానుల నిరీక్షణ ఫలించనుంది. మేటి బ్యాటర్లను సైతం వణికించే డేంజరస్ పేసర్ మయాంక్ యాదవ్ వచ్చేస్తున్నాడు. గత ఎడిషన్లో నిప్పులు చెరిగిన ఈ స్పీడ్‌స్టర్ త్వరలోనే జోరుమీదున్న లక్నో సూపర్ జెయింట్స్ స్క్వాడ్‌తో కలవనున్నాడు. గాయాల కారణంగా దాదాపు ఆరు నెలలుగా క్రికెట్‌కు దూరమైన మయాంక్ తాజాగా ఫిట్‌నెస్ సాధించాడు. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో కోలుకున్న అతడు బౌలింగ్ ప్రాక్టీస్‌లోనూ మునపటిలా సత్తా చాటాడు. దాంతో, ఏప్రిల్ 15వ తేదిన అతడికి ఎన్‌సీఏ నిర్వాహకులు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇవ్వనున్నారు. అది రావడమే ఆలస్యం ఈ స్పీడ్‌స్టర్ లక్నో శిబిరంలో చేరడం ఖాయమంటున్నాయి విశ్వసనీయ వర్గాలు. ఇంతకుముందే మయాంక్ త్వరలోనే జట్టుతో కలుస్తాడని లక్నో కోచ్ జస్టిన్ లాంగర్ సంకేతాలు ఇచ్చిన విషయం తెలిసిందే.

**4 మ్యాచుల్లో 7 వికెట్లు**

కుడిచేతివాటం పేసర్ అయిన మయాంక్ యాదవ్ పదిహేడో సీజన్‌లో తన పేస్‌తో అదరగొట్టాడు. గంటకు 150 కిలోమీటర్లకు పైగా వేగంతో బంతులు సంధించి వరల్డ్ క్లాస్ బ్యాటర్లకు సైతం చెమటలు పట్టించాడు. 4 మ్యాచుల్లో 7 వికెట్లు తీసి లక్నో విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత గాయం కారణంగా సీజన్‌కు దూరమయ్యాడు. అయితే.. ఐపీఎల్ ఫామ్‌తో ఆ తర్వాత భారత టీ20 జట్టుకు ఎంపికైన మయాంక్.. అద్భుతంగా రాణించాడు. అయితే.. వెన్నుభాగంలో నొప్పితో ఆరు నెలలు ఆటకు దూరమయ్యాడు.

## పంజాబ్ కింగ్స్‌కు పెద్ద షాక్.. గాయంతో స్టార్ పేసర్ ఔట్..!



సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఓటమిపాలైన పంజాబ్ కింగ్స్‌కు పెద్ద షాక్. ఆ జట్టు ప్రధాన పేసర్ లాకీ ఫెర్గూసన్ టోర్నీ మొత్తానికి దూరం కానున్నాడు. ఉప్పల్ మైదానంలో బౌలింగ్ చేస్తుండగా కండరాల నొప్పితో ఫెర్గూస్ మైదానం వీడాడు. అయితే.. ఈ స్పీడ్‌స్టర్ ఎప్పుడు అందుబాటులోకి వస్తాడో తెలియదని అంటోంది పంజాబ్ యాజమాన్యం. దాంతో, పంజాబ్ తర్వాతి మ్యాచ్‌లకు ఈ పేస్ గన్ దూరమయ్యే అవకాశం ఉంది. 'ఫెర్గూసన్ మళ్లీ జట్టుతో కలిసి మైదానంలోకి దిగేది ఎప్పుడనేది చెప్పలేం. కనీసం ఆఖరి మ్యాచ్‌లకు అయినా అతడు అందుబాటులో ఉండడం అసాధ్యం అనిపిస్తోంది. సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో ఫెర్గూసన్ పెద్ద గాయమే చేసుకున్నాడు' అని సోమవారం పంజాబ్ ఫాస్ట్ బౌలింగ్ కోచ్ జేమ్స్ హోప్స్ వెల్లడించాడు. ఈ సీజన్‌లో 4 మ్యాచుల్ ఆడిన ఈ కివీ పేసర్ 5 వికెట్లు పడగొట్టాడు. అతడికి ప్రత్యామ్నాయంగా గ్జావియర్ బార్ట్‌లెట్, అజ్మతుల్లా ఒమర్‌జాయ్‌ల పేర్లను పరిశీలిస్తోందని సమాచారం.



# ఇప్పట్లో పెళ్లి ప్రస్తావన లేదు

మిల్కీ బ్యూటీ తమన్నా గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు ఒకప్పుడు టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఇటీవల పెద్దగా అవకాశాలు దక్కించుకోలేకపోతున్న ఈ భామ ఐటమ్ సాంగ్స్ చేస్తూ అదరగొడుతుంది. అయితే తమన్నా కొద్ది రోజులుగా విజయ్ వర్మతో రిలేషన్‌లో ఉంది. కాని ఇటీవల అతనికి బ్రేకప్ చెప్పినట్టు- సమాచారం. విజయ్ వర్మతో డేటింగ్ వరకు ఓకే, పెళ్ళికి సిద్ధంగా లేనని చెప్పడంతో అతనితో తమన్నా బ్రేకప్ చేసుకుందని వార్తలు వినిపించాయి. అయితే తమన్నా ఇప్పుడు ఓదెల2 చిత్ర ప్రమోషన్స్‌తో బిజీగా ఉంది. ఇందులో శివశక్తి రోల్‌లో డిఫరెంట్ పాత్రలో కనిపించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పెళ్లిపై అడిగిన ప్రశ్నకు ఆమె స్పందించారు. మీరు పెళ్లెప్పుడు చేసుకోబోతున్నారని ఇంటర్వ్యూలో అడగ్గా.. ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదని చెప్పకొచ్చింది. తమన్నా సమాధానం విని అందరు ఆశ్చర్యపోతున్నారు. ఇక తమన్నా కొంతకాలంగా బాలీవుడ్ నటు-డు విజయ్ వర్మతో ప్రేమలో మునిగి తేలింది.. వీరిద్దరికీ బ్రేకప్ అయ్యిందంటూ వార్తలు హల్చల్ చేశాయి. దీనిపై ఇద్దరూ ఇప్పటివరకూ స్పందించలేదు. ఇటీవల వేర్వేరుగా ఈ ఇద్దరు ఫంక్షన్స్ కి , పార్టీలకి హాజరవుతున్నారు. దీంతో వారిద్దరు విడిపోయారని భావిస్తున్నారు. ఇటీవల సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు సైతం ఇద్దరికీ బ్రేకప్ అయ్యిందనే వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. ఆఫర్లు లేకపోవడంతోనే చిన్న సినిమాల్లో నటిస్తున్నారా? అనే ప్రశ్నకు తమన్నా బదులిస్తూ.. తన దృష్టిలో చిన్న సినిమా, పెద్ద సినిమా అని ఉండదని.. కంటెంట్ బాగుంటే పెద్ద సినిమా అవుతుందని.. లేకుంటే చిన్న సినిమా అవుతుందని చెప్పకొచ్చింది. ఇప్పటివరకూ సినిమాల్లో అమ్మాయిల్ని డాక్టర్‌గా, పోలీస్ ఆఫీసర్‌గా డిఫరెంట్ రోల్స్‌లో చూశాం. కానీ శివశక్తి రోల్‌ను ఎవరూ స్కీన్‌పై చూపించలేదు. ఇది ఓ పెద్ద బాధ్యత. శివశక్తులు ఎలా ఉంటారో ప్రజలకు తెలియాలి. ఈ సినిమా చూస్తే అసలు ఎందుకు తీశామో వారికి అర్థమవుతుందని చెప్పారు.



## హిట్ యూనివర్స్‌లో

# హిట్ ద థర్డ్ కేస్

హిట్' యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న సరికొత్త చిత్రం 'హిట్ ది థర్డ్ కేస్' నాని కథానాయకుడిగా శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈసినిమా సిద్ధమవుతోంది. శ్రీనిధి శెట్టి కథానాయిక. ఇందులో నాని పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో అర్జున్ సర్కార్‌గా కనిపించనున్నారు. తాజాగా ఈసినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. వరుస హత్యలు.. అర్జున్ వాటిని ఎలా ఛేదించాడు అనే కోణంలో ఈ సినిమా సాగనుందనేది ప్రచార చిత్రాలు చూస్తే తెలుస్తోంది. అర్జున్ సర్కార్‌గా నాని సంభాషణలు, నటన విశేషంగా ఆకట్టుకునేలా ఉన్నాయి. 'హిట్ 1, 2'తో పోలిస్తే ఇది చాలా వైల్డ్‌గా ఉన్నట్లు అర్థమవుతోంది. వేసవి కానుకగా మే 1న ఇది విడుదల కానుంది. ఇక ట్రైలర్ విడుదల కార్యక్రమం వైజాగ్‌లో వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాని పాల్గొని అభిమానులతో ముచ్చటించారు. సినిమా విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమా తప్పకుండా విజయాన్ని అందుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. వైజాగ్‌తో తనకు ఉన్న అనుబంధం గురించి మాట్లాడారు. ఈ ప్రాంతవాసులు తనని అల్లుడిగా చూస్తుంటారని చెప్పారు. అభిమానులను ఉద్దేశించి మీ ఎనర్జీ చూస్తుంటే సాయంత్రం వరకూ ఇక్కడే ఉండాలని ఉంది. 15 ఏళ్ల క్రితం నా పెళ్లికి ముందు ఒక అమ్మాయిని కలవడానికి వైజాగ్ వచ్చేవాడిని. ఆ తర్వాత ఆమెనే పెళ్లి చేసుకున్నా. గత 15 ఏళ్ల నుంచి మిమ్మల్ని కలవడానికి వస్తున్నా. అప్పుడు వచ్చిందీ ప్రేమ కోసమే.. ఇప్పుడు వస్తోందీ ప్రేమ కోసమే. ఇక్కడి వారితో అంతటి అనుబంధం ఏర్పడింది. వేరే ఊర్లకు వెళ్తే అక్కడివారు నన్ను ఒక అన్న లేదా తమ్ముడిలా చూస్తారు. కానీ వైజాగ్ వాళ్లు మాత్రం నన్ను అల్లుడిలాగే చూస్తారు. అది నాకెంతో ప్రత్యేకంగా అనిపిస్తుంది. మేమంతా ఒక అద్భుతమైన చిత్రాన్ని అందించనున్నాం. ఇది కొత్త జానర్ సినిమా. మే 1వ తేదీన మనం గెలుస్తాం. నాని యాక్షన్ సినిమాలు చేయాలని కోరుకునే వారంతా ఒకటో తేదీ థియేటర్లకు వచ్చేయండి. నాని లవ్ స్టోరీలు, ఫీల్‌గుడ్, ఫన్ చిత్రాలు చేయాలనుకునేవారు ఆరోజు కాస్త జాగ్రత్తగా ఉండండి. నాని అన్నిరకాల చిత్రాల్లో యాక్ట్ చేయాలనుకునే వారు మా చిత్రాన్ని ఎంజాయ్ చేయండని సరదాగా అన్నారు.

## కృత్రిమ మేధతో

# చక్రి స్వర రూపకల్పన

### మాస్ జాతరలో స్పెషల్ అట్రాక్షన్


మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం నుంచి మొదటి గీతంగా 'తు మేరా లవర్'ను విడుదల చేశారు. ప్రోమోతోనే అందరి దృష్టిని ఆకర్షించిన 'తు మేరా లవర్' గీతం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూశారు. తాజాగా విడుదలైన ఈ పాట, ఒక్కసారి వినగానే శ్రోతలకు అభిమాన గీతం మారిపోతోంది. ధమాకా జోడి రవితేజ-శ్రీలీల అందరి అంచనాలను అందుకునేలా, అద్భుతమైన కెమిస్ట్రీత్రో మరోసారి మ్యాజిక్ చేశారు. ప్రేక్షకులకు వెండితెరపై పూర్తి స్థాయి ట్రీట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈ పాటతో చెప్పకనే చెప్పేశారు. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో 'తు మేరా లవర్' గీతాన్ని అద్భుతంగా స్వరపరిచారు. భాస్కరభట్ల సాహిత్యం మాస్ మెచ్చేలా ఉంది. రవితేజ బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇడియట్'లోని ఐకానిక్ చార్ట్‌బస్టర్ 'చూపుల్తో గుచ్చి గుచ్చి చంపకే' పాటకు ట్రిబ్యూట్ గా మలిచిన 'తు మేరా లవర్' అభిమానులకు విందు భోజనంలా ఉంది. దీనిని ఒక ప్రత్యేకమైన సంగీత నివాళిగా మార్చడానికి నిర్మాతలు కృత్రిమ మేధస్సుని ఉపయోగించి దివంగత సంగీత దర్శకుడు చక్రి స్వరాన్ని తిరిగి సృష్టించారు. రవితేజ శైలి ప్రత్యేక డ్యాన్స్ స్టెప్పులు, శ్రీలీల అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ఈ గీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు-కుంటోంది. దర్శకుడు భాను బోగవరపు రవితేజ అభిమానులతో పాటు-, మాస్ ప్రేక్షకులు మెచ్చే విధంగా 'మాస్ జాతర'ను మలుస్తున్నారు. ప్రముఖ ఛాయగ్రాహకుడు విధు అయ్యన్న తన ప్రభావవంతమైన విజువల్స్ తో పాటకి తగ్గట్టుగా మాస్ వైబ్‌ను అద్భుతంగా చూపించారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు.




# ఆలోచించి సినిమా చేస్తా

### నెటిజన్ కామెంట్స్‌కు నిధి ఘాటు రిప్లై

సోషల్ మీడియాలో సెలబ్రిటీల మీద అప్పడప్పడూ నెటిజన్లు ఇబ్బంది పెట్టే కామెంట్లు చేయడం మనం చూస్తూనే ఉంటాం. కొన్ని సార్లు సెలబ్రిటీలు వాటిని సీరియస్‌గా తీసుకుని స్పందిస్తూ ఉంటారు. ఇప్పడు నిధి అగర్వాల్ కూడా ఇలాగే సీరియస్ గా స్పందించింది. తాజాగా ఓ పేజీలో నిధి గురించి పోస్టు చేశారు. దానిపై ఓ నెటిజన్ స్పందిస్తూ.. నిధి అగర్వాల్ ను శ్రీలీలతో పోలుస్తూ కామెంట్ చేశాడు. శ్రీలీల ఇప్పటికే చాలా సినిమాలు చేస్తోందని.. నిధి మాత్రం ఇస్మార్ట్ శంకర్ తర్వాత ఏం చేసింది అంటూ ప్రశ్నించాడు. ఈ కామెంట్ కు స్వయంగా నిధి అగర్వాల్ సీరియస్ గా స్పందిస్తూ అతనికి లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చి పడేసింది.ఆమె స్పందిస్తూ.. 'ఇస్మార్ట్ శంకర్ తర్వాత హీరో సినిమా చేశాను. తమిళంలో మూడు సినిమాలు చేశాను. హరిహర వీరమల్లు సినిమాకు సైన్ చేశాను. ఆతృతతో సినిమాలు చేయాలని లేదు. ఆలోచించి మంచి సినిమాలు చేయాలని చూస్తున్నాను. నా గురించి నువ్వు అంత -టె-న్షన్ పడకు. నీ పని చూసుకో బ్రదర్' అంటూ కౌంటర్ ఇచ్చింది నిధి అగర్వాల్. ఆమె చేసిన కామెంట్స్ ఇప్పడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నిధి అగర్వాల్ నుంచి త్వరలోనే హరిహర వీరమల్లు సినిమా రాబోతోంది. దానిపై మంచి అంచనాలు ఉన్నాయి. ఇది పాన్ ఇండియా సినిమాగా వస్తోంది. ఇది హిట్ అయితే నిధికి మళ్లీ అవకాశాలు పెరిగే ఛాన్స్ ఉంటుంది.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463